నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 28 మార్చి 2025 | పేజీలు 8

## ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి స్వామి



3 లో...

## దర్శిలో మరో ఉన్నత విద్యామణిహారం



3 లో...

## మతసామరస్యానికి ప్రతీక ముస్లిం మతం: కలెక్టర్



4 లో...



# డాక్టర్ ఉగ్ర @ అభివృద్ధి

నియోజకవర్గ రూపురేఖలు మార్చి మరోమారు ఓట్లు అడిగేందుకు మీ దగ్గరికి వస్తా అంటూ నాడు నేడు చెప్పిన మాటలను నిజం చేస్తూ నిరంతరం అభివృద్ధే తన ధ్యేయం అంటూ ముందుకు అడుగులు వేస్తున్న ఉగ్రుడు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి.

వివరాలు 3లో

- రూ.139 కోట్ల పెట్టుబడితో కనిగిరిలో రిలయన్స్ రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్
- 2న నారా లోకేష్, అనంత్ అంబానీతో శంకుస్థాపన
- పారిశ్రామిక వాడగా మారనున్న కనిగిరి
- అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ఉగ్ర నమూనా
- దివాకరపల్లెలో ఇంటిగ్రేటెడ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు
- పదివేల మందికి పైగా ఉపాధి అవకాశం
- ప్లాంట్ ఏర్పాటుతో వినియోగంలోకి బీడు భూములు
- యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే ఉగ్ర పర్యవేక్షణలో శంకుస్థాపనకు సిద్ధం

## అర్హులందరికీ రుణాలివ్వాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రుణాలు మంజూరు చేయడంలో కేవలం లక్ష్యాలకే పరిమితం కాకుండా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన అందరికి రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం ఆమె అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. 2024-25 సంవత్సరంలో మూడో త్రైమాసానికి సంబంధించిన రుణ పంపిణీపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో పశు పోషణ, మత్స్య, వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు ఎక్కువగా అవకాశాలు ఉన్నందున విరివిగా రుణాలు ఇవ్వాలని చెప్పారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్త రావాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని, ఈ దిశగా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని రుణాలు మంజూరు చేయాలన్నారు. దీనిపై ఎల్‌డిఎం రమేష్ మాట్లాడుతూ పరిశ్రములు అనుబంధ రంగాలకు ఈ వార్షిక ప్రణాళికలో 2024

మిగతా 3లో

## సీఎం పర్యటన ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలి: కలెక్టర్



4 లో...





## పల్లెసీమల్లో పరిశుభ్రతే కూటమి లక్ష్యం

### పంచాయతీలకు ట్రాక్టర్లు కేటాయించిన మంత్రి స్వామి

కొండెపి, మేజర్‌న్యూస్: పల్లెసీమలు పరిశుభ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కింద గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం కొండపి నియోజక వర్గ పరిధిలోని 6 మండలాల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలకు మంజూరు చేసిన ట్రాక్టర్లను గురువారం కొండపి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రారంభించి సంబంధిత గ్రామ పంచాయతీలకు మంత్రి స్వామి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద 2 వేల జనాభా కలిగిన గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా తొలి విడతలో రాష్ట్రంలో 55.44 కోట్లతో 903 ట్రాక్టర్లను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో ప్రకాశం జిల్లాకు 120 ట్రాక్టర్‌లను రూ.7,36,80,000ల విలువతో కేటాయించగా, కొండపి నియోజకవర్గానికి రూ.1.10 కోట్లతో 18 ట్రాక్టర్లను కొనుగోలు చేసి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలోని 18 గ్రామ పంచాయతీలకు కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటనాయుడు, నియోజకవర్గ పరిధిలోని మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## దుకాణాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో మక్కా మసీదు దుకాణాలు ప్రారంభోత్సవం చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్ర మంలో మండలం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివ రావు, రివిపూడి నాగ మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్య క్షులు యార్లగడ్డ సుబ్బారావు, మద్దిరాల అన్నమ్మ, మల్లి బోయిన గోపి, చుక్కా పరమేశ్వరావు, వందనం, ఉమర్, మునీర్, ఇంతాయాజ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దూడల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి



నగరం, మేజర్‌న్యూస్: రైతులు పాడి గేదెల పాల ఉత్పత్తి పెంపొందించుకుంటూ, దూడల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులను పాటించాలని స్థానిక పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎ. రమణమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని పూడివాడలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేలుజాతి లేగదూడల ప్రదర్శన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పశుభీమా పథకంలో గేదెలకు ఇన్సూరెన్స్ చేయించు కోవాలని, గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించు కోవాలన్నారు. ప్రదర్శనలో 85 దూడలు పాల్గొనగా, కారంకి శ్రీనివాసరావు, లచ్చి బసవపున్నయ్య, ఏలూరి రామ్‌గోపాల్‌లకు చెందిన దూడలు బహుమతులు పొందాయి. అనంతరం రైతులందరికీ ప్రోత్సాహక బహుమతులతోపాటు కిలో మినరల్ మిక్స్, ఒక లీటరు డైరెటానిక్ అందజేశారు. కార్యక్రమంలో చేబ్రోలు డిఎల్‌డిఏ డాక్టర్ చలపతి, పూడివాడ పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్‌కె కరీముల్లా, కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ ఎం. హేమప్రియ, వెటర్నరీ సహాయకులు వెంకటేశ్వరరావు, సారధి, సిబ్బంది జయగోపాల్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి: ఏఓ వెంకటకృష్ణ



అద్దంకి, మేజర్‌న్యూస్: భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని బొమ్మనంపాడు గ్రామంలో రైతు ఓలకు భూసార పరీక్షల వలన కలుగు ఉపయోగాల గురించి తెలియజేశారు. భూసార పరీక్షల వలన సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చు అని భూమిలో నత్రజని, భాస్వరం, పొటాష్ లతో పాటు సూక్ష్మ పోషకాలు అయినటువంటి జింక్, బోరాన్, కాల్షియం, ఇనుము ఎంత మోతాదు ఉన్నాయో తెలుసుకోవచ్చున్నారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆజాద్, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెదపులివర్రు గ్రామ ఉపసర్పంచ్‌గా శ్రీనివాసరావు ఏకగ్రీవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం, పెదపులివర్రు గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ గా తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది.గురువారం జరిగిన ఎన్నికల్లో ఉప సర్పంచ్ గా రెండవ వార్డు పంచాయతీ సభ్యులు గొర్రెపాటి శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

# రహదారి విస్తరణలో ప్రజలు ఆందోళన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి 216 డైవర్షన్ బైపాస్ రోడ్డు కొరకై వెదుళ్ళపల్లి, బేత పూడి, స్టువర్టుపురం ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ హెచ్ 216 కుందేరు వైపుకు బైపాస్ నిర్వహించాలని కోరుతూ గురువారం వెదుళ్ళపల్లి సెంటర్లో సమావేశం జరిగింది. పులిపాక హరిప్రసాద్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించి బాపట్ల ఇంజనీర్ కళాశాల వద్ద ఉన్న బైపాస్ రోడ్డు ను కుందేరు వైపు నుండి ఈపూరుపాలెం వరకు ఉన్న బైపాస్ రోడ్ లో కలపాలని కోరారు. జాతీయ రహదారి 216 వెదుళ్ళపల్లి గ్రామ మధ్యలో పోవుచున్న నేపథ్యంలో 3 ఏళ్ళ క్రితమే ఈ రహదారిని 3 రోడ్ల గా విశాల పరిచారు. ఇదిఇలాఉండగా మరల ఎన్ హెచ్ 216 కు 4 రోడ్లుగా మరింత విస్తరించాలని వచ్చిన వార్తల నేపథ్యంలో వెదుళ్ళపల్లి పరిసర పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. 216 జాతీయ రహదారి రోడ్డు 4 రోడ్లుగా విస్తరణ జరిగితే తీవ్ర సమస్యలు వస్తాయి. జడ్పీ హైస్కూల్ వెదుళ్ళపల్లి పాఠశాలలు, దేవాలయాలు, చర్చిలు, వెదుళ్ళపల్లి బేతపూడి స్టువర్టుపురం గ్రామాలలోని లు పేదల నివాస గృహాలు వ్యాపారస్తులు రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాగాల చిన కోటేశ్వరావు, అన్నం భాస్కర్, సాతులూరి నాగేశ్వరరావు, డాక్టర్ స్వరల హనుమంతరావు, డాక్టర్ ఆంజనేయచారి ,డివి రమణయ్య , అక్కల చిన్న వెంకటేశ్వర్లు, నాయుడు బ్రహ్మాచారి, పోకూరి సుబ్బారావు, పోకూరి ప్రసాద్, నంబూరి.వెంకటేశ్వర్లు, చౌట భాస్కర్, చిన్న బోతుల రత్నాకర్, రాగాల వెంకటరావు, మచ్చ సాహెబ్ రెడ్డి, కే నాగిరెడ్డి, ఆసోది చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈటీఏపీ సాఫ్ట్‌వేర్‌పై రెండు రోజుల శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యా ర్థులు, పరిశోధకులు, నిపుణుల కోసం ఈటీఏపీ సాఫ్ట్ వేర్ పై రెండు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం 2025 మార్చి 27, 28 తేదీలలో నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమానికి మొదటిరోజు బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస రావు, కార్యదర్శి మానం నాగేశ్వర రావు ముఖ్య అతిథులు ఓగా విచ్చేశారు. ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం యొక్క ప్రాముఖ్య తను వివరించారు. ఈటీఏపీ వంటి ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు భవిష్య త్తులో మంచి ఉద్యోగ అవకాశాలు పొందగలరని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యదర్శి మానం నాగేశ్వ రరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమాదేవి పలువు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ఈటీఏపీ సాఫ్ట్‌వేర్ కు సంబంధించిన వివిధ అంశాలపై నిపుణులు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను అందిస్తారు. విద్యార్థులు, అధ్యాపకులు ఈ విలువైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటి రోజు ముఖ్య వక్తగా బెంగళూరు లోని ఈటీఏపీ సాఫ్ట్‌వేర్ సంస్థకు చెందిన ఆర్ అండ్ డి ఇంజనీర్ బాలాజీ ఖన్నన్ ఈటీఏపీ సాఫ్ట్‌వేర్ యొక్క వివిధ అంశాలపై సమగ్రమైన అవగాహన కల్పించారు. విద్యుత్ వ్యవస్థల విశ్లేషణ, రూపకల్పనలో ఈ సాఫ్ట్‌వేర్ యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు.

# గురుకుల పాఠశాలకు గ్రైండర్ బహుకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల ఉన్నత పాఠశాలకు 18000/- విలువ చేసే గ్రైండర్ బహుకరణ కార్యక్రమం గురువారం జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో, శ్రీరంగనాయకులు బుక్స్, ఫాన్సీ స్టోర్ అధినేత బుల్లిబాబు, విశ్రాంత ఉపాధ్యాయుడు వారణాసి రఘురామశర్మ సౌజన్యంతో, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి అధ్యక్షత వహించిన సభలో, రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకర రావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, తాళ్లూరి బాబురావు, పువ్వాడ రామకోటేశ్వరావు, జాగర్ల మూడి శివకుమారి, నర్రా శ్రీలక్ష్మీ, చదలవాడ గృహ లక్ష్మి, తమ్మన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బాలికలు మంచి క్రమశిక్షణతో కష్టపడి చదివి పాఠశాలకు మంచిపేరు తేవాలని పేర్కొన్నారు. తమ పాఠశాలలో 650 మంది విద్యార్థినులున్నారని, తమ మెస్ కి గ్రైండర్ అవసరమని రోటరీ సభ్యులను అడిగిన వెంటనే ఇచ్చినందుకు, ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి రోటరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమనంతరం దాత బుల్లి బాబుని శాలువా, జ్ఞాపికతో సత్కరించారు.

## ప్రపంచ రంగస్థల దినోత్సవ సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 1961లో వియన్నాలో జరిగిన ఇంటర్నేషనల్ థియేటర్ ఇనిస్టిట్యూట్ వారి 9వ ప్రపంచ కాంగ్రెస్ లో మార్చి 27వ తేదీని ప్రపంచ రంగస్థల దినోత్సవంగా ప్రకటించాలని నిర్ణయించారని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ తెలియజేశారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయం లో జరిగిన ప్రపంచ రంగస్థల దినోత్సవ సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. రంగస్థల అభ్యున్నతికి ప్రతి సంవత్సరం మార్చి 27వ తారీకు రంగస్థల దినోత్సవం గా నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ రంగస్థల, లఘు చిత్ర, సినిమా నటులు షేక్ సయిాద్ పీర్ మాట్లాడుతూ 64 కళలలో నటన ఒక ప్రధాన కళ అని అన్నారు. బాపట్ల కు చెందిన కొర్రపాటి గంగాధరరావు పి ఎల్ నారాయణ ,కే ఎస్ టి శాయి, రామ్ కుమార్ తదితరులు ఆంధ్ర రంగస్థల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ సభలో ఆదం షఫీ, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, కాళిదాసు, దగ్గుమల్లి శ్యామ్యూల్ , డాక్టర్ ఎస్ శ్రీనివాస్, మర్రి మాల్యాద్రి రావుతదితరులు పాల్గొన్నారు.

# పరిహారానికి దరఖాస్తు గడువు పొడిగింపు

బాపట్ల, మేజర్‌న్యూస్: 2021 ఆగస్టు 26 నుండి 2022 మార్చి 31 వరకు సంవత్సర కాలంలో ఈ శ్రమ గుర్తింపు కార్డు కలిగిన అసంఘటిత రంగ కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణించినా,పూర్తి వైకల్యా నికి గురైనా వారు పరిహారం కోసం దరఖాస్తు చేసుకు నేందుకు గడువు ఈనెల 31వ తేదీ వరకు పొడిగించి నట్లు కార్మిక శాఖ అధికారిని సాయి జ్యోతి తెలియజే శారు. ప్రమాద మరణానికి రూ. 2 లక్షలు, పూర్తి వైకల్యానికి రూ.1లక్ష మంజూరు చేస్తారని,ఇప్పటి వర కు దరఖాస్తు చేసుకోని బాపట్ల నియోజకవర్గ బాధిత కార్మికులు నమో దు చేసుకోవాలని సూచించారు. బాపట్ల కార్మిక శాఖ కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించాలని తెలి యజేశారు.



## రంగస్థలం పాత్ర అజరామరం

బాపట్ల, మేజర్‌న్యూస్: వినోదం కోసం మనకున్న ఐచ్చికాలలో రంగస్థలం అజరామరమైనది. ప్రజలను రంజింప చేయడంలోను, చైతన్య పరచడంలోను దాని పాత్ర అద్వితీయమైనది. నాటక రంగ మాధ్యమం నేడు నిరాదరణకు గురవుతున్నది. దానిని పునరుజ్జీవం చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది. నేటి యువత య్నెక్క స్క్రీన్ టైం తగ్గించడానికి నాటకమాధ్యమానికి బహుళ ప్రాచూర్యం కల్పించవలసి ఉందని అన్నారు రంగస్థల కళాకారులు కే ఎస్ టి శాయి. ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో సుప్రసిద్ధ రంగస్థల నటులు కే ఎస్ టి శాయి ని ఘనంగా సన్మానించారు. ఫోరం కార్యదర్శి డా పి సి సాయిబాబు మాట్లాడుతూ దర్శకుడిగా, నటుడిగా, రచయితగా శాయి 4 దశాబ్దాల పాటు రంగస్థలాన్ని ఏలారు. ఆయన నాటిక లేకుండా ఆనాడు పరిషత్ పోటీలు జరిగేవి కాదు. ఆయన బాపట్లకి వన్నె తెచ్చారు.అటువంటి గొప్ప రంగస్థల కళాకారుడు శాయిని సన్మానించుకోవడం బాపట్ల ని గౌరవించుకోవడమే గ భావిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో చిత్రకారుడు జీవి, రంగస్థలం నటుడు భాషా పాల్గొన్నారు.

## పండిత శ్రీనివాసమూర్తికి ఉగాది పురస్కారం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మండలంలోని జంపని శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం వంశపారంపర్య అర్చకులు వైఖానస ఆగమ పండితులు ఆధ్యాత్మిక ప్రచారకర్త శ్రీమాన్ మేడూరి శ్రీనివాసమూర్తికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన బాపట్లలోని భావనారాయణ స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఉగాది పురస్కారం అందించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గెత్తం శ్యామ సుందర బాబు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పురస్కార నిబంధనలకు అనుగుణంగా శ్రీనివాసమూర్తిని ఎంపిక చేసినట్లు తెలిపారు. బాపట్ల జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వారి చేతుల మీదుగా ఉగాది పర్వదినాన ఉదయం గం 9 లకు ఉగాది పురస్కారాన్ని అందించనున్నట్లు తెలిపారు.

## బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ కు 2025-26 సంవత్సరమునకు గురువారం జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులుగా కె.అవినాష్, ఉపాధ్యక్షులు, కె. రవి, ప్రధాన కార్యదర్శి, సి.హెచ్ రామాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ, ఎమ్. శ్యామలా దేవి, కోశాధికారి, బి. చిరంజీవి మార్కండేయులు, మహిళా న్యాయవాది ప్రతినిధి, జి. సువర్ణ నాగమొహిని. ఈ ఎన్నికలకు ఎలక్షన్ అధికారిగా సీనియర్ న్యాయవాది యలవల నరేష్, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా ఐ. రామాంజనేయులు వ్యవహరించారు. ఎన్నికలను ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్య ప్రసాద్ పర్యవేక్షించారు. ఎన్నికైన అభ్యర్థులను బార్ అసోసియేషన్ సభ్యులు పుష్ప గుచ్చాలతో అభినందించారు.



## ప్రభుత్వ వైద్యం అందేలా ప్రత్యేక శ్రద్ధ

### వైద్యుల సమావేశంలో మంత్రి స్వామి

కొండెపి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం సాయంత్రం కొండపి మండల కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ మందిరంలో కొండపి నియోజకవర్గ పరిధిలోని సిహెచ్‌సి, పిహెచ్‌సిల డాక్టర్లు, హెల్త్ సూపర్‌వైజర్స్, ఆశావర్కర్లతో సమావేశమై ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మెరుగైన వైద్య సేవలు అందించి. శిశు, మాతృ మరణాలు తగ్గించే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఓపి మరియు ఐపి సేవలు మెరుగుపరచాలని తెలిపారు. చిన్న చిన్న జబ్బులకు అనవసరమైన రిఫరెన్స్ చేయకుండా ఆసుపత్రిలోనే వైద్యం అందించే విధంగా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి, వైద్య సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు జరిగేలా క్షేత్రస్థాయిలో ఆశావర్కర్లు కృషి చేయాలని, దీనికి గాను ఆశావర్కర్లుకు ప్రోత్సాకాలు అందచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కొండపి లోని సి హెచ్ సిలో పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి తేవడం జరిగిందని, ఈ విషయమై ప్రజలకు ముఖ్యంగా పేద ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, డిసిహెచ్ఎస్. డా. సూరిబాబు, డిపిఓ వెంకటనాయుడు, కొండపి నియోజవర్గ పరిధిలోని సిహెచ్‌సి, పిహెచ్‌సిల డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్స్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 29న ఒంగోలుకు ఎంపి మాగుంట రాక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 29వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. శనివారం ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30కి ఒంగోలులో టిడిపి కార్యాలయంలో జరుగు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 11.30 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 7 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 30వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఒంగోలులో శ్రీ విశ్వావసు నామ ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొంటారు. 11 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## అర్హులందరికీ రుణాలు ఇవ్వాలి: కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి** డిసెంబర్ 31వ తేదీ నాటికి 91.99 శాతం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 88.72 శాతం రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. మెప్మా అద్వర్యంలోని స్వయం సహాయక సంఘాలకు లక్ష్యానికి మించి 4 రెట్లు రుణాలు ఇచ్చామని చెప్పారు. డిఆర్‌డిఏ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు 83 శాతం రుణాలు ఇచ్చామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎఫ్‌ఐడిడి రోహిత్ అగర్వాల్, నాబార్డు డిడిఎం రవి కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక అధికారి బేబీ రాణి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, డిఆర్‌డిఏ పిడి నారాయణ, మెప్మా పిడి శ్రీహరి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, ఏపిఎంఐపి పిడి పివి రమణ, జిల్లా సెరీకల్చర్ అధికారి సుజన్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, మైనార్టి సంక్షేమ శాఖ ఈడి ధనలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ, రూడ్ సెట్ డైరెక్టరు శ్రీనివాస రెడ్డి, జౌళి శాఖ సహాయ సంచాలకులు రఘునంద, ఏపి సిపిడిసిఎల్, వివిధ బ్యాంకర్లు, స్వచ్ఛంద సంస్థల, వాణిజ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.








## డాక్టర్ ఉగ్ర @ అభివృద్ధి

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో గత ఐదేళ్లలో అభివృద్ధి అమడదూరంలో ఆగిపోయింది. కనిగిరి నేడు పారిశ్రామిక రంగానికి రాష్ట్రస్థాయిలో రూపాంతరం చెంది వలసలు నివారించేందుకు ఉగ్ర చేస్తున్న ముందడుగులు ఒక్కొక్క అడుగు ముందుకు పడుతుంది. పీసీపల్లి మండలంలోని దివాకరపల్లి సమీపంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ఇంటిగ్రేటెడ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. రిలయన్స్ అధినేత అంబానీ కూడా హాజరు కారున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటుతో 10,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. 12,000 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి అందులో రిలయన్స్ ఇంటిగ్రేటెడ్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ప్లాంట్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధికారులతో కలిసి శంకుస్థాపన చేసే ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. కరువు పరిస్థితుల కారణంగా ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ చొరవతో రిలయన్స్ అనంత్ అంబానీ సహకారంతో అడుగుల ముందుకు వేశారు. దివాకరపల్లి సమీపంలో ఇంటిగ్రేటెడ్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కావడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నారు.

## ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### ఇఫ్తార్ విందులో మంత్రి స్వామి, కలెక్టర్, ఎమ్మెల్యే బీఎన్, ముస్లీం మత పెద్దలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ప్రభుత్వం ఆధ్వ ర్యంలో గురువారం స్థానిక గుంటూరు రోడ్‌లోని పి.ఎ.జి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్ విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు గంగాడ సుజాతతో కలిసి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇమామ్, మౌజామ్‌లకు పెండింగ్ గౌరవ పారితోషకాలను చెల్లించామని, అల్లా దయతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని చెప్పారు. శాసనసభ్యులు విజయకుమార్, మేయర్ సుజాత మాట్లాడుతూ భక్తి భావానికి, సేవా గుణానికి పవిత్ర రంజాన్ మాసం ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. జిల్లా ప్రజలకు అధికార యంత్రాంగము తరపున కలెక్టర్ ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి వారు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో డి.ఆర్.ఓ చిన ఓబులేసు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పార్థసారథి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా మైనార్టీ కార్పొరేషన్ ఈ.డీ. ధనలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, స్టెప్ సి.ఈ.ఓ శ్రీమన్నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

## దర్శిలో మరో ఉన్నత విద్యామణిహారం

### ఐటి విద్యాశాఖా మంత్రి లోకేష్ హామీ - సాధికారిక, మండల కమిటీ ఏర్పాటు చేయాలని సూచన

### తాగునీటి ఏద్దడి నివారణకు నిధులు కేటాయించాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా ఉన్న సాధికారిక కమిటీలు, మండల కమిటీలను వెంటనే పూర్తి చేయాలని నారా లోకేష్ సూచించినట్టు దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు కడియాల లలిత్‌సాగర్‌లు గురువారం ఐటీ మంత్రి నారా లోకేష్‌బాబుని తన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలపై డాక్టర్ లక్ష్మి దంపతులు సుదీర్ఘంగా చర్చించారు. నామినేట్ పోస్టుల భర్తీ ప్రక్రియ అంశాలపై ఆయనతో మాట్లాడారు. ఈ సందర్భంగా వెనుకబడిన దొనకొండ ప్రాంతంలో సోలార్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు మన ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. దర్శి ప్రజల ఆకాంక్షల కనుగుణంగా మన కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు మీరు అందిస్తున్న సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపేందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. దర్శి పట్టణంలో కురిచేడు రోడ్‌లోని మోడల్ స్కూల్ పక్కన ఉన్న ఆరు ఎకరాలలో ప్రతిపాదనలో ఉన్న డిగ్రీ కాలేజీ, స్కూలు భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు, ఈ మేరకు 17 కోట్ల అంచనాల ప్రతిపాదనను అందజేయడం జరిగిందని వివరించారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని, త్వరలో డిగ్రీ కాలేజీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదే విధంగా అన్నా క్యాంటీన్ పునర్ధరణ, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు ముందుకు తీసుకువెళ్లడం, ఖాళీగా ఉన్న విద్యా శాఖలోని పోస్టుల భర్తీ, వివిధ పాఠశాలల భవనాల నిర్మాణం, నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై లోకేష్‌తో సుదీర్ఘంగా చర్చించినట్లు డాక్టర్ లక్ష్మి వివరించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మన కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరిగేందుకు నిధులు మంజూరు చేయాలని కూడా కోరినట్లు తెలిపారు. పార్టీకి వెన్నుముకగా ఉన్న సాధికారిక కమిటీలను వెంటనే పూర్తి చేయాలని, మండల కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరినట్లు వివరించారు.



## ముస్లింలకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు

కనిగిరి, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా వడ్డించారు. ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు భారీగా హాజరయ్యారు.

## గుంటి గంగమ్మ తిరునాళ్ల కొబ్బరిచిప్పల వేలంపాట



తాళ్లూరు, మేజర్‌న్యూస్: వచ్చే నెల 14 నిర్వహిస్తున్న శ్రీ గుంటి గంగ భవాని అమ్మవారి తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కందుకూరు డివిజనల్ ఆఫీసర్ సత్యనారాయణ అన్నారు. గురువారం రోజున ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గుంటి గంగా భవాని అమ్మవారి సన్నిధిలో కొబ్బరి చిప్పల వేలంపాట నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ తిరునాళ్ల జరిగే రెండు రోజులు 13 మధ్యాహ్నం నుంచి 15 మధ్యాహ్నం వరకు తిరునాళ్ల పాట గత సంవత్సరంలో 1 లక్ష54 వేలు, ఈ సంవత్సరం 3 లక్షల ఆరు వేలు వరకు పాడారు. గత సంవత్సరం కొబ్బరి చిప్పల పాట రూ.34వేలు, ఈ సంవత్సరం కొబ్బరి చిప్పల పాట రూ.74వేలు వరకు పాడారు. సంవత్సరం మొత్తం నిర్వహించిన పాటలో గత సంవత్సరం 4 లక్షల 70 వేల రూపాయలు వరకు పాడారు. ఈ సంవత్సరం 4 లక్షల 78 వేల రూపాయలు వరకు పాడారు. ఇందులో గుంట పల్లి వాసు, ఆలయ చైర్మన్ గురు బ్రహ్మం, ఆర్ఎ కె.ప్రసాద్ రావు, పాటదారులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాలయ వార్షిక వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వర స్వామి శివాలయాలలో వార్షిక వేడుకలలో భాగంగా శాంతి కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వాసుదేవశాస్త్రి ,కోటప్పకొండ కృష్ణశాస్త్రి ఆధ్వర్యంలో ఇసుకపల్లి మారుతి వాణిగాయత్రి ,బండాత్మ కూరు రమాకాంత్ శర్మ శుభశ్రీ,శ్రీరామచంద్రమూర్తి సుస్మిత దంపతులు కల్యాణ పూజలు చేశారు.ఈ సందర్భంగా గణపతి పూజ, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ,శ్రీసూక్తం,పురుష సూక్తం, అభిషేకములు,గణపతి హోమం,సరస్వతి హోమం, రుద్రహోమం,మేధా దక్షిణామూర్తి హోమం,నవగ్రహాల హోమం,పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు



బాపట్ల, మేజర్‌న్యూస్: డిఆర్డిఏ పిడిగా బాధ్యతలు స్వీకరించిన కె శ్రీనివాసరావు. కృష్ణాజిల్లా డిఆర్డిఏ పిడిగా విధులు నిర్వహిస్తూ బాపట్ల జిల్లా డిఆర్డిఏ పీడీగా బదిలీపై వచ్చారు. పూర్వపు ఇంచార్జ్ పిడి పి పద్మ రేపల్లె డి ఎల్ డి ఓ అదనపు బాధ్యతలు స్వీకరించి డిఆర్డిఏ పీడీగా విధులు నిర్వహించారు.పద్మ ప్రస్తుతం రేపల్లె డిఎల్డిఓ గా కొనసాగుతున్నారు. డిఆర్డిఏ పిడిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం సీఎం పర్యటన విధులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# మహిళల సాధికారతకు చంద్రబాబు కృషి: ఎమ్మెల్యే





వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మహిళా సాధికారతే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు ఉన్నతి ద్వారా అందించే వ్యక్తిగత రుణాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల సృష్టికర్త చంద్రబాబు నాయుడని గుర్తు చేశారు. మహిళలను లక్షాధికారులను గా పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశ మన్నారు.గత ఐదేళ్ల పాలనలో మహిళా సంఘాలను కూడా భ్రష్టుపట్టించారని,తిరిగి సంఘాలను గాడిలో పెడుతున్నామన్నారు. అధికారులు గత విధానాల నుంచి బయటికి రావాలని లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటా యని హెచ్చరించారు.రుణాలు పొందిన మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు వ్యక్తిగత రుణాల కింద రూ 23 లక్షల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,పార్టీ నాయకులు గొట్టిపాటి భాను గంగాధర్,ఏరియా కోఆర్డినేటర్ రమేష్ 5 మండలాల ఏపిఎంలు,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# పర్యాటక రంగ ప్రాధాన్యతపై ఫలించిన నరేంద్రవర్మ కృషి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల సూర్య లంక సముద్ర తీర అభివృద్ధికి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేసిన కృషి ఫలించింది. శాసనసభ్యుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అసెంబ్లీలో 9 నిమిషాలు మాట్లాడి సూర్య లంక పై సానుకూల స్పందన వచ్చే విధంగా ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి సఫలీకృతుల య్యారు. తొలి సమావేశంలోనే సూర్యలంక సముద్ర తీరాని కి 97 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యేలా చేసిన తొలి ప్రయత్నం లోనే తన సంకల్పాన్ని సాధించుకోగలిగారు.సూర్యలంకకు నిధులు మంజూరు చేయటం తనకెంతో సంతోషం కలిగించిందని నరేంద్ర వర్మ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బాపట్ల నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల పర్యాటకులను పలకరిస్తూ అద్భుత సుందర మణిహారంగా విరాజిల్లుతున్న సూర్యలంక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనటానికి ఇదొక్కటే బలమైన ఉదాహరణ అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. చీరాల ఓడరేవు నుండి బాపట్ల సూర్యలంక తీరాన్ని కలుపుతూ రహదారి ఆవశ్యకతను తెలియజేస్తూ తాను చేసిన ప్రతిపా దనకు ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుం దనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. 97 కోట్ల రూపాయల నిధుల మంజూరు తో బాపట్ల సూర్య లంక అభివృద్ధికి తొలి అడుగు పడిందని పేర్కొ న్నారు. రాష్ట్రంలోని అనేక పర్యాటక ప్రదేశాలకు మించి బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో పుష్క లమైన వనరులు ఉన్నాయని తెలిపారు. పర్యాట కులకు అందమైన అనుభూతిని కలిగించే ఒక రమణీయ పర్యాటక కేంద్రంగా సూర్య లంకకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం తాను చేసిన ప్రతిపాదనపై వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తూ ప్రకటన చేయటం తన తొలి సంక ల్పానికి లభించిన ఒక గొప్ప సంకేతంగా భావిస్తు న్నానని నరేంద్ర వర్మ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏప్రిల్ 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడానికి అవసరమైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.మురళి అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 1వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో గురువారం చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్.పి తుషార్ డూడి సందర్శించారు. కొత్త గొల్లపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి దిగటానికి అనుకూలం హెలిప్యాడ్ ఏర్పాటు చేయవలసిందిగా ఆర్ %డ% బి అధికారులను ఆదేశించారు.2వేల మంది ప్రజలు హాజరయ్యే విధంగా కూర్చోవడానికి అనుకూలంగా సభా ప్రాంగణ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ప్రజా వేదిక వద్ద జీరో పావర్టీ గురించి రెండు స్టాల్స్ ని ఏర్పాటు చేయవలసిందిగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు కు ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సుమారుగా 4 గంటల పాటు కొత్త గొల్లపాలెం గ్రామంలో జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ దిగిన అనంతరం ప్రజా ప్రతినిధులను కలుసుకోవడం జరుగుతుందని పెన్షన్లు పంపిణీ చేయడానికి లబ్ధిదారుల గృహాలకు వెళ్లిన అనంతరం స్థానికంగా ఉన్న రామాలయం సందర్శిస్తారని తదుపరి ప్రజా వేదికకు వెళతారని ముఖ్య మంత్రితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. అనంతరం తిరిగి హెలిప్యాడ్ కు వెళతారని ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులకు కేటాయించి విధులను నిర్వహించాలని చెప్పారు. జిల్లా ఎస్.పి తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ ,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి , డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మతసామరస్య ప్రతీక ముస్లిం మతం: కలెక్టర్

బాపట్ల మేజర్ న్యూస్: రంజాన్ పండగను పురస్కరించుకొని గురువారం స్థానిక కాపు కళ్యాణ మండపం లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మతంలో ప్రపంచంలో అందరూ ఒప్పుకునేది సహృద భావమని అన్నారు. అందులో ఎలాంటి వర్గాలు గాని, కులాలు గాని, బేధాలుగాని,తారతమ్యాలు గాని,వ్యత్యాసాలు గాని లేకుండా అందరూ ఒకచోట గుమికూడి ప్రార్థన చేసుకునే సోదర భావంతో ఉంటుందన్నారు. ముస్లింలు హిందువులతో కలిసిపోయి అన్నదమ్ములుగా జీవిస్తున్నారని అన్నారు. ఈ మతంలో ఉండే పవిత్రత అటువంటిది అని ఆయన అన్నారు. నెలవంక చూసినప్పటి నుండి ప్రారంభం అయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్ష చేపడతారని ఆయన అన్నారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షేక్ రోషన్ జమీర్ భాష, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల తహసిల్దార్ సలీమా, తదితరులు పాల్గొన్నారు.

# జార్జి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఎస్బి టెట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రీజనల్ టెక్ ఫెస్ట్ ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా ఎస్బిటిఈటి బోర్డు విద్యార్థులకు అందించిన ప్రశంసా పత్రాలను కళాశాల సాంకేతిక సలహాదారు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ విద్యార్థులకు అందించి వారిని అభినందించారు. ఐఓటి బేస్డ్ అగ్రికల్చర్, డిజిటల్ లిటరసీ అనే అంశాలపై విద్యార్థులు వారి నమూనాలను ఒంగోలులో జరిగిన రీజనల్ టెక్ ఫెస్ట్‌లో ప్రదర్శించారు. గైడ్లుగా వ్యవహరించిన కళాశాల స్టాఫ్ సాయిష, స్వాతిలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఎటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులను తర్ఫీదు నిచ్చి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనిపించేటట్లు చూడాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ పిపి సాధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాచింగ్ గ్రాంట్ విడుదల

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వినతి మేరకు2025 ఫిబ్రవరి వరకు సిపియస్ నెల వారి చందాను దాదాపు ప్రతి నెలా ఉద్యోగుల ఆయా పి ఆర్ ఏ ఎన్ అకౌంట్ లకు ప్రతి నెలా జమచేయడం హర్షణీయం,ఆనంద దాయకమని జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీ మోహన్ తెలిపారు.గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలానే సిపియస్ ఉద్యోగులకు రావలసిన డి ఏ బకాయిలు కూడ వెంటనే మంజూరు చేయాలని ఏపిసిపియస్ఈఏ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# బికెవి రహదారి పరిశీలించిన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కళావతి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో నిర్మాణంలో ఉన్న బెంగుళూరు కడప విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణపనులను గురువారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళావతి పరిశీలించారు. ఈసందర్భంగా పెదగో గులపల్లె, దర్శి తిమ్మక్కపల్లె గ్రామాల్లో రహదారి నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా పెదగోగులపల్లె రెవెన్యూ పరిధిలో 793,794 సర్వే నెంబర్లకు సంభందించి చీదారత్తమ్మకు చెందిన భూమికి సర్వేచేసి హద్దులు ఏర్పరచి రహదారి నిర్మాణంలో భూమి కోల్పోతున్నట్లయితే పరిశీలించి నివేదిక పంపాలని అదేవిధంగా బికెవి జాతీయ రహదారికి సంభందించి పెండింగులో ఉన్న క్లయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించడానికి సంబందిత రైతులకు వివరించి నిర్మాణ పనులు జరిగేలా చూడాలని స్థానిక తహశీల్దార్ డి.మంజునాధరెడ్డికి సూచించారు. అనంతరం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బందితో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సమావేశం నిర్వహించి మండలంలో రెవెన్యూ పరమైన సమస్యలు త్వరితగతిన పరిష్కరించడానికి కృషిచేయాలని అదేవిధంగా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళావతి, తహశీల్దార్ మంజునాథరెడ్డి, వీఆర్వో తిరపతయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ రంగ స్థల దినోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కళారంగం ఎప్పుడూ సమాజ హితం కోరుకుంటుందని, అటువంటి కళారంగం ఆదరణ కోల్పోతుందని అ ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు అన్నారు. శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థలం దినోత్సవాన్ని నిర్వహించారు. ఒంగోలు సీవీన్ రీడింగ్ రూమ్ కళా ప్రాంగణంలో జరిగిన ఈకార్యక్రమానికి ముందు కళాపోషకులు తిరుపతి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమానికి అధ్యక్షులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. అన్న నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనిషిజీవితాన్ని ప్రభావితం చేసేదే కళారంగమని, అలాంటి కళారాంగాన్ని, కవిత్వాన్ని ఆదరించేవారు తక్కువయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షు కార్యదర్శులు మిడసల మల్లికార్జునరావు, కనమాల రాఘవులు, డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, తేళ్ల అరుణ, కుర్రా ప్రసాద్ బాబు, గుంటూరు సత్యనారాయణ, రాయపాటి ఆశీర్వాదం తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నాటకరంగ భక్త చింతామణి లవ్ సీన్, శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకాలను ప్రదర్శించారు.

# ఆధునిక వైద్యసేవలతో చీరాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే మాల కొండయ్య, కూటమి నేతలు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా 23.75 కోట్లతో చీరాల వైద్యశాలకు క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాల కొండయ్య మాట్లాడారు. వైద్యం పరంగా చీరాలలో ఉన్న సమస్యలను వైద్యమంత్రి సత్యకుమార్ యాదవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని వెంటనే వారు స్పందించి చీరాలకు 50 పడకల ఐసియు యూనిట్ మంజూరు చేయడం చీరాల ప్రజల అదృష్టమన్నారు. వాస్తవానికి వైద్య కళాశాలల్లో, జిల్లా కేంద్రాల్లో ఉండాల్సిన 50 పడకల ఐసీయూ యూనిట్ చీరాల రావడం గొప్ప విషయమన్నారు. ప్రాణాంతక సమయాలలో రోగులకు ఈ యూనిట్ అత్యంత ప్రయోజనంకరంగా ఉంటుందని చీరాల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు చీరాల ప్రభుత్వ వైద్యశాల ఆరోగ్య ప్రధానిగా ఉందబోతుందని చెప్పారు. గతంలో ఎన్నడు లేని విధంగా మెడికల్ పరంగా చీరాల అభివృద్ధి చెందుతుంది అంటే దానికి కూటమి ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కార్యక్రమంలో హాస్పటల్ సూపరెన్టెంట్ సుభాషిని, హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు వలివేటి మురళీకృష్ణ, బండారుపల్లి హేమంత్ కుమార్, లక్కాకుల లక్ష్మి, చీరాల పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం ఎంపిపిగా బండి లక్ష్మీదేవి ఎన్నిక



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం ఎంపీపీగా బండి లక్ష్మీదేవి ఎన్నికయ్యారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో మొత్తం 15 మంది ఎంపీటీసీలు ఉండగా, వారిలో ఒకరు చనిపోగా మరొకరు రాజీనామా చేయడంతో మిగిలిన 13 మంది ఎంపీటీసీ సభ్యులచే ఎన్నిక నిర్వహించగా మొత్తం ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా బండి లక్ష్మీదేవిని ఎన్నుకున్నారు.

# పెద్ద మొత్తంలో పన్నులు బకాయిలు వసూళ్లు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరపాలక సంస్థకి చెల్లించివలసినటువంటి ఆస్తి పన్ను వసూళ్లలో భాగంగా గురువారం నెల్లూరు బస్టాండ్ దగ్గర్లో గల హెూటల్ సరోవర్, రాజధాని లాడ్జి, కోలాస్ హెూటల్ యాజమాన్యం వారు, వారి పన్ను బకాయిలు మొత్తం సుమారు హెూటల్ సరోవర్ 8 లక్షల 80 వేల రూపాయలు, రాజధాని లాడ్జి సుమారు 7లక్షల రూపాయలు, కోలాస్ హెూటల్ వారు సుమారు 2 లక్షలు 50 వేల రూపాయలను చెక్కుల రూపేణా ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్‌కి అందచేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా నగరపాలక సంస్థకి చెల్లించవలసినటువంటి ఆస్తిపన్ను కొళాయి పన్ను, ఖాళీ స్థలం పన్నుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం అందించిన 50శాతం రాయితీ సదుపాయంను ఉపయోగించి వెంటనే చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర ప్లాక సంస్థ కమీషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావుతో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర శెట్టి శ్రీనివాసులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు నాగార్జునరెడ్డి, శంకర్, సునీల్, సాయి, సాయి రాఘవ, కిషోర్ పాల్గొన్నారు.

# స్కాట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కూనం రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హెచ్.నిడమానూరులో గురువారం స్కాట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ లాల్ సాహెబ్ గారు మాట్లాడుతూ ఈ పాఠశాల పిఎంశ్రీ క్రింద నమోదు కావడంతో క్రమశిక్షణ, సామాజిక సేవలను పెంపొందించేందుకు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథి షేక్ అబ్దుల్ కరీమ్‌సాహెబ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడంలో భారత స్కాట్స్ అండ్ గైడ్స్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి స్కాట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పాఠశాల గైడ్స్ కెప్టెన్ షేక్ షర్మిళ మాట్లాడుతూ స్కాట్స్ అండ్ గైడ్స్ యూనిట్లలో చేరిన విద్యార్థులకు రెండేళ్ళ శిక్షణ ఇచ్చి, పరీక్షలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి గవర్నర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని వివరించారు. పాఠశాల స్కాట్స్ మాష్టారు కనపర్తి మాల్యాద్రి విద్యార్థులతో స్కాట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ గావించి విద్యార్థులచే దీక్ష, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కనిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా బాలనారాయణ ఎన్నిక



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి బార్ అసోసియేషన్ ఎన్నిక గురువారం జరిగింది. ఈ ఎన్నికల్లో ఎర్రజాల బాల నారాయణ సమీప ప్రత్యర్థి అచ్చాల ఆది నర్సారెడ్డిపై గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా సయ్యద్ షాహిద్ మహమ్మద్, కార్యదర్శిగా బుల్ల ప్రఫుల్ల కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా ప్రసూన, నంబుల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రెజరర్ స్థానానికి పోటీ చేసినటువంటి షేక్ మీరావలి, ఎస్.మాలకొండ రెడ్డి ఇరువురికి సమానంగా ఓట్లు రావడంతో ఇరువురి మధ్య పోటీ అనివారమైనందున సమానంగా చెరి ఆరు నెలలు పదవి అలంకరించే విధంగా కమిటీ తీర్మానం చేయడం జరిగింది. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం సీనియర్ న్యాయవాది చింతకుంట్ల సాల్మన్ ఆధ్వర్యంలో జరిగింది. నూతన కమిటీని న్యాయవాదులు సీనియర్ న్యాయవాదులు అందరూ అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష పదవిని అలంకరించిన బాల నారాయణ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తానని అన్నారు.

# రక్తదాన శిబిరం ఏర్పాటు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. మార్కాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎంపిహెచ్ఈఓ చలపతిరావుతో పాటు ఆయన సిబ్బంది మోడల్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది నుండి రక్తాన్ని సేకరించారు. దీనికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.రామ కోటయ్య,రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్, డాక్టర్ జి.పుష్పరాజు నిర్వాహకులుగా వ్యవహరించారు.ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యాదిద్య హాజరయ్యారు. రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జి.శ్రీధర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ డా.ప్రదీప్‌తోపాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి గుర్తింపు కార్డులు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు నగరంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టిడిపి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. గత నెలలో ఒంగోలు నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు చేపించుకున్న 51,700 సభ్యత్వ నమోదుపై డివిజన్ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు

పామూరు, మేజర్‌న్యూస్: చెత్త నుంచి సంపద కేంద్రాల ద్వారా సంపద సృష్టించవచ్చని టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, యర్రంరెడ్డి నర్సారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంపద కేంద్రం ఆవరణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంపద తయారీ కేంద్రం వినియోగంపై వివరాలు ను పంచాయతీ కార్యదర్శి జి. అరవింద ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి పంచాయతీ కార్యదర్శి జి. అరవింద రెడ్డి, యస్.కె రసూల్ (కావేరి), మోసే తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఎంట్రన్స్‌లో ప్రతిభ కనబరిచిన విశ్రాంతి హైస్కూల్ విద్యార్థులు





భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు నవోదయ ఎంట్రన్స్ లో ప్రతిభను కనపర్చినట్లు హైస్కూల్ కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జనవరి 18న ఆరవ తరగతికి,ఫిబ్రవరి 8న 9వ తరగతికి ప్రతిష్టాత్మంగా నిర్వహించిన నవోదయ ఎంట్రన్స్ పరీక్షలలో విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఇద్దరు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.పాఠశాలలో చదువుతున్న మత్తి లక్ష్మీ ప్రవస్తి,బొంత మోహన్ కృష్ణ సాయి లు ఎంట్రన్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎంపికైనట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ వెంకట్రావు, ప్రధానోపాధ్యాయులు ఫణి పార్థసారథి,పాఠశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది,తదితరులు విద్యార్థులను అభినందించారు.

## అమ్మ ఆశ్రమానికి ఆర్థిక సాయం



మార్టూరు, మేజర్ న్యూస్: మా ర్టూరు వాస్తవ్యులు చెన్నుపల్లి కోటేశ్వరరావు భార్య శివకుమారి పుట్టినరోజు సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంలో అన్నదానం జరిపించి ఆశ్రమంపై అంతస్తు భవనానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎస్టి కమిషన్ చైర్మన్‌ను కలసిన పురపాలక కమిషనర్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణమునకు ఓ ప్రైవేటు కార్యక్రమము నిమిత్తం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్.టి. కమిషన్ చైర్మన్ డా.డి.వి.జి శంకరరావు ని హెూటల్ గౌతమ్ గ్రాండ్ నందు మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించిన మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథరెడ్డి.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్తు మరమ్మతుల్లో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణం లోని గరటయ్యకాలనీ కాకానిపాలెం నందు విద్యుత్తు సరఫరాకు ఆటంకం కలుగుతుందని ఏఈ ఎన్. శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈఅసౌకర్యాన్ని వినియోగదారులు గమనించాలని సూచించారు.

# చిత్రకారులకు ప్రజా సంఘాల ఘన సన్మానం



కంభం, మేజర్‌న్యూస్: కంభం మండలం గాయత్రి నవోదయ కోచింగ్ సెంటర్ ఆవరణలో గురువారం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన చిత్రకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో గత 35 సంవత్సరాలుగా చిత్రలేఖనంలో అఖండ ప్రతిభను చాటుతూ ఇప్పటికే 58 జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అవార్డులు సాధించిన డాక్టర్ వజ్రగిరి జస్టిస్ గారు పాల్గొని చిత్రకారులను ప్రోత్సహిస్తూ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి సంద్రపాటి ప్రభాకర్ అధ్యక్షతన వహించి మాట్లాడుతూ మన కంభం ప్రాంత చిత్రకళాకారులు అంతర్జాతీయ స్థాయిలో చిత్రలేఖనంలో అవార్డులు సాధించటం మన ప్రాంతానికి గర్వకారణమని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని మన కంభం పట్టణాన్ని జాతీయ స్థాయిలో నిలబెట్టాలని వారు తెలిపారు. 2024 -25 సంవత్సరాలలో అమలాపురంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో కంభం పట్టణం కు చెందిన పటాన్ ఖాసీం ఇంటర్నేషనల్ అవార్డులు 4, నేషనల్ అవార్డులు 7. అలానే యం రాజశేఖర్ రాజు ఇంటర్నేషనల్ అవార్డులు 3, నేషనల్ అవార్డులు 6. ఇ వెంకట్ ఇంటర్నేషనల్ అవార్డు 1, నేషనల్ అవార్డులు 4. విజయ్ కుమార్ ఇంటర్నేషనల్ అవార్డు 1, నేషనల్ అవార్డు 1 సాధించారు. అదేవిధంగా గిద్దలూరు చెందిన శేఖర్ కి నేషనల్ అవార్డు 5 ఇంటర్నేషనల్ అవార్డు 3 సాధించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మల్లికార్జున గిద్దలూరు బార్ అసోసియేషన్ సెక్రటరీ, కొత్తపల్లి విజయ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దాసరి యోబు బహుజన పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, పాండు రిటైర్డ్ ఎంప్లాయ్ సెక్రటరీ, పుల్లయ్య ఎక్స్ ఆర్మీ యూనియన్ ప్రెసిడెంట్, డి. యోబు స్వచ్ఛంద సేవ సంస్థ, డాక్టర్ సద్దాం సంఘ సేవకులు మరియు చిత్రకారులు చిత్రకలాభిమానులు, పుర ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పగడాల ప్రవీణ్‌కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ దైవజనులు క్రైస్తవులకు ప్రతి విషయంలో అండగా నిలబడేటువంటి మంచి వ్యక్తి పగడాల ప్రవీణ్ రాజమండ్రి దగ్గర మరణించటం చాలా బాధకరం. క్రైస్తవ సమాజం జీర్ణించుకోలేనటువంటి విషయము. ఈ విషయమై కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ జగన్ పాల్ మాట్లాడుతూ దైవజనులు పగడాల ప్రవీణ్ యొక్క మరణం మీద అనేకమైనటువంటి అనుమానాలు ఉన్నాయి. ఈ అనుమానాలకు సంబంధించి క్రైస్తవ పెద్దలు ఎంతగానో పోరాడుతున్నారు. ఈవిషయమై సరైనటువంటి న్యాయం జరగకపోతే అనేక విధాలుగా క్రైస్తవ సహెూదరి సహెూదరులు, క్రైస్తవ సంఘాలు, నాయకులు అందరూ కూడా సంబంధిత అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తారని, శాంతి యుత ర్యాలీలు చేపడతారని తెలియజేశారు. అన్ని జిల్లాలు, అన్ని మండలాలలో కూడా క్రైస్తవ దైవసేవకులు అందరు కూడా ఈ విషయం మీద స్పందించి ప్రవీణ్ పగడాలకి న్యాయం జరగాలని, అంతేగాకుండా క్రైస్తవుల మీద జరుగుతున్నటువంటి అన్యాయాలను, దాడులను ప్రభుత్వం అరికట్టాలన్నారు. భారత దేశములో ఉన్నటువంటి హిందూ, ముస్లిం, క్రైస్తవులందరు కూడా సహెూదరులుగా ఉండాలని తెలియచేశారు.

# గొర్రెలు మేకలకు తక్షణమే నీటి సౌకర్యం కల్పించాలి



వెలిగండ్ల మేజర్‌న్యూస్ మండల పరిధిలోని చెన్నంపల్లి, కమ్మ పాడు తదితరగ్రామాల్లో గొర్రెల కాపరులతో మాట్లాడుతూ మండలంలో గొర్రెల కాపరులు ఉన్నటువంటి గ్రామాలలో త్రాగునీటి సౌకర్యము మరియు త్రాగునీరు నింపుకోవటానికి తొట్లు ఏర్పాటు చేయాలని తమ దృష్టికి వచ్చిందని వారన్నారు. నియోజవర్గంలో గొర్రెలకు తాగునీళ్లు, మేత తీవ్ర సమస్యగా ఉన్నది. దీనివలన సగం కుటుంబాలు వలసలలో జీవిస్తున్నాయి. జిల్లాలో దాదాపుఅన్ని చోట్ల ఇదే పరిస్థితి ఉన్నది. గ్రామాల్లో ఉన్న తాగునీటి బోర్లు చాలా కాలం నుండి చెడిపోయి ఉన్నాయి. అధికారులు వెంటనే రిపేర్లు చేసి వాటికి అనుసంధానంగానే తొ ట్లు కట్టించాలని, బోర్లు లేని చోటనీటి తొట్లు కట్టించి ట్యాంకర్స్ ద్వారా నింపాలని , సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాము, అంతేకాకుండా మేత సమస్య పరిష్కారం కోసం దాన సబ్సిడీకి సరఫరాచేసి వలసలు నివారించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఖండే బాలకృష్ణ, గొర్రెల కాపర్లు నారాయణ ,సుబ్బయ్య, చలమయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా వెంకటరత్నం



వెలిగండ్ల మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుడిపాటి పల్లి గ్రామానికి చెందిన కటికల వెంకటరత్నం వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమితులయ్యారు ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీగా నియమించినందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఒంగోలు పార్లమెంట్ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి కి కనిగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దద్దల్ నారాయణకు జిల్లా జడ్పీటీసీ అధ్యక్షులు గుంటక తిరుపతికి ధన్యవాదాలు తెలిపారు వైయస్సార్ పార్టీకి కుల పెద్ద చేయుటకు తమ శాసశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు

# శీలంవారిపల్లెలో 1 నుండి ఆర్‌సిసి క్రికెట్ టోర్నమెంట్

సిఎస్పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి,అంకాలమ్మ పోలేరమ్మ గ్రామదేవతల ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ ఒకటవతేదీ నుండి ఏడవతేదీవరకు కనిగిరి మాజీశాసనసభ్యులు కదిరిబాబురావు మరియు దాతలు,గ్రామపెద్దల సహకారంతో ప్రకాశం,నెల్లూరు జిల్లాలస్థాయి 22వ ఆర్.సి.సి.క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడునని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.టోర్నమెంట్ ఏప్రిల్ 1వతేది మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు ప్రారంభి స్తారని నిర్వాహకులు తెలిపారు. ఈపోటీలలో ప్రథమ బహుమతి కదిరిప్రకాశరావు, బ్రదర్స్ 50,116 షీల్డ్,రెండవ బహుమతి మునగల ప్రవీణ్ కుమార్ రెడ్డి(అమెరికా) 30,116 షీల్డ్, మూడవ బహుమతి కదిరిరత్నం కుమా రుడు శివ 20,116 షీల్డ్,నాలుగవ బహుమతి కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు 10,116 షీల్డ్ అందజేస్తున్నట్లు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ షేక్ ఖాజావలి బొంబాయి జ్యూవెలర్స్ 3,116 షీల్డ్ ఇస్తున్నట్లు అదేవిధంగా దాతల సహకారంతో టోర్నమెంట్ వసతు లు కల్పిస్తున్నట్లు తెలిపారు.క్రికెట్ టోర్నమెంట్ ను క్రీడాకారులు క్రీడాభిమానులు గ్రామ పెద్దలు గ్రామస్థులు ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పాల్గొను జట్లు ఈనెల 31వతేది సాయంత్రం లోపు ఎంట్రీఫీజు 500 రూపాయలు చెల్లించి పేర్లునమోదు చేసుకో వాలని 9493355202 నెంబరుకు ఫోన్ పే,గూగుల్ పే ద్వారా చెల్లించి నమోదు చేసుకోవాలని వివరాలకు 94933552 02,7013898748, 6362367 650 ఫోను నెంబర్లను సంప్రదించాలని క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.



## టిడిపి ఆవిర్భావ దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈ నెల 29 న జరగనుంది. అందులో భాగంగా టిడిపి ఆవిర్బవ దినోత్సవం కు ముండ్లమూరు లో ఏర్పాట్లు చేస్తున్నారు. బస్టాండ్ సెంటర్‌లో గల ఎన్.టి.ఆర్ విగ్రహం వద్ద గురువారం డోజర్ తో చదును చేయించారు. ఈ కార్యక్రమం లో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొంటారని మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను తెలి పారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘము అధ్యక్షులు కంకణాల వెంకటరావు, మేదరమెట్ల వీర నారాయణ, గుంటుపల్లి రంగ నాయకులు, మలేంపాటి కోటయ్య, కంకణాల చలపతి, కుమ్మిత పేరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి కైవసం చేసుకున్న వైసిపి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం మండల పరిషత్ ఎంపీపీ ఎన్నికల్లో వైసిపి సంచలన విజయం సాధించింది. వైసీపీ ఎంపీపీ అభ్యర్థి 11 మంది ఎంపీటీసీ సభ్యుల ఏకగ్రీవ మద్దతుతో దెందుకూరి సీతారామరాజు విజయం సాధించారు. పిట్టలవానిపాలెం మండల పరిషత్ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన బాపట్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మాజీ శాసనసభ సభాపతి కోన రఘుపతి. ప్రభుత్వం మారినా ఎంపీటీసీలు ప్రస్తుత ప్రభుత్వం పై సానుకూలంగా లేకపోవడంతో వైసిపి ఎంపీపీ వార్ వన్ సైడ్ అయ్యింది.

## ఎంఈఓ 2ను ఘనంగా సన్మానించిన ఎస్ఎంసి చైర్మన్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలో ని గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పోలా నాగ భూషణ్ రెడ్డి గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారి 2 నియమితులైన సందర్భంగా ఆ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మోడీ బాల నాయక్ విద్యాశాఖ అధికారి పోలా నాగభూషణ్ రెడ్డి గారిని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కుట్టు శిక్షణ కేంద్రానికి భవనం పరిశీలన



అద్దంకి, మేజర్‌న్యూస్: కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముందుగా మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన భవనాలను ఎంపీడీ వో బి సింగయ్య గురువారం పరిశీలించారు. రాష్ట్రప్రభుత్వం మహిళ స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు గాను టైలరింగ్ లో ఉచిత శిక్షణ, కుట్టుమిషన్ల పంపిణీ చేపట్టనుంది. ఇందులో భాగంగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న మహిళలకు శిక్షణ ఇవ్వనున్నారు. మూడు నెలల కాలపరిమితితో ఈ శిక్షణా శిబిరం జరగనుంది. దీనికిసంబందించి ఎంపీడీవో బి సింగయ్య ఆధ్వర్యంలో భవన పరిశీలన చేశారు. శింగరకొండ వద్ద గల ఎన్టీఆర్ క్రీడావికాసకేంద్రం, ధేనువకొండ పునరావాసకాలనీవద్ద గల భవనాలను పరిశీలించారు.



## ఉపాధి హామీ మేట్లు బాధ్యతగా వ్యవహరించాలి

కొమరోలు, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో శ్రమశక్తి సంఘాల ద్వారా మేట్లుగా ఎన్నుకోబడిన వ్యక్తులు ఉపాధికి సంబంధించిన విధులు, ఎన్ ఎంఎమ్ ఎస్ యాప్ యొక్క వివరాలు తెలుసుకొని బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి గురువారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన శిక్షణ తరగతులలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక ఏపీఓ మహాలక్ష్మి అధ్యక్షత వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ శ్రమశక్తి సంఘాల ద్వారా మేట్లుగా ఏర్పడిన వారు మేట్ల యొక్క విధులను, బాధ్యతలను కూలీలకు హాజరు చేసే విధానాన్ని, మస్టర్ నిర్వహణను, మార్కింగ్ గురించి అన్నిటిని తెలుసుకొని ఉండాలన్నారు. అలాగే కూలీలకు ఎంత పని చేస్తే ఎంత మేర కూలి పడుతుందో కూడా కూలీలకు వివరించే విధంగా అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం రైతు వారి కుంటలను గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించి తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు కోటిరెడ్డి, శ్రీనివాసులు, బాలిరెడ్డి, లక్ష్మీరెడ్డి, నాగన్న,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు .

## విజయవాడ ఏ ప్లస్ కన్వర్షన్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో జహీర్



పొదిలి, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు విజయవాడ ఏ ప్లస్ కన్వర్షన్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన జనసేన పార్టీ నాయకులు హల్ చల్ జహీర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ముస్లింసోదరులతో కలిసి సీఎం చంద్రబాబు ప్రత్యేకప్రార్థనల్లో పాల్గొన్నారు.

## ఎంపీడీవో, ఎంఈఓ-1 సమక్షంలో పదవి బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ 2గా నాగభూషణ్ రెడ్డి

గిద్దలూరు మేజర్‌న్యూస్: గిద్దలూరు మండల విద్యాశాఖాధికారి-2గా పి.నాగభూషణరెడ్డి సాయంత్రం 4-30నిలకు మండల పరిషత్ కార్యాలయం, మరియు ఎం ఆర్ సి నందు ఎంఈఓ- 1, ఎంపీడీవో సమక్షంలో విధులలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకుడు పిడతల రమేష్ రెడ్డి మాజీ ప్రధానోపాధ్యాయుడు మార్కాపురం రాంభూపాల్‌రెడ్డి ఉపాధ్యాయుడు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడండి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్



కనిగిరి, మేజర్ న్యూస్ :స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సదరన్ రీ వెరిఫికేషన్ క్యాంపును అధికారులు ఏర్పాటు చేశారు. గురువారం నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో దివ్యాంగులు రీ వెరిఫికేషన్ క్యాంపుకు తరలివచ్చారు. దివ్యాంగులకు సరైన వసతులు లేకపోవడం, రీ వెరిఫికేషన్ ప్రక్రియ తీవ్ర జాప్యం కావడంతో వారు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కు దివ్యాంగులు తాము పడుతున్న ఇబ్బందులపై ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు మున్సిపల్ చైర్మన్ చేరుకొని, దివ్యాంగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 150 మంది వరకు దివ్యాంగులు రీ వెరిఫికేషన్ క్యాంపుకు హాజరవుతున్నారన్నారు. అయితే వారికి కూర్చునేందుకు సరిపడా కుర్చీలు లేక, తాగునీరు, భోజనం వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.కనీస వసతులను అధికారులు కల్పించుకో పోవడం విచారకరమన్నారు.ఇటీవల గిద్దలూరులో సదరన్ క్యాంప్ కోసం వచ్చిన మహిళ అక్కడే గుండెపోటుతో మృతి చెందిందని,ఇటువంటి పరిస్థితులు కనిగిరిలో పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత వైద్యులు, అధికారులపై ఉందన్నారు. దివ్యాంగులకు కనీస వసతులు కల్పించి, త్వరితగతిన రీ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని హాస్పిటల్ సూపరిండెంట్ వెంకట సుబ్బయ్యకు సూచించారు.

# 'పోక్సో' చట్టంపై అవగాహన పెంచుకోవాలి: సిఐ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: 'పోక్సో' చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం చీమకుర్తిలో ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు పోక్సో చట్టంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు మాట్లాడుతూ పోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయన్నారు, 18 ఏళ్లలోపు వయసు గల పిల్లలపై వేధింపులకు పాల్పడకుండా 'పోక్సో' చట్టం ఉపయోగపడుతుందన్నారు. సెక్షన్ల వారీగా చట్టాల తీవ్రతను వివరించారు. పిల్లల పట్ల ఉపాధ్యాయులు ఏ విధంగా వ్యవహరించాలనే దాని గురించి, ఎవరైనా పిల్లలు ఏదైనా లైంగిక వేధింపుల గురించి సమాచారాన్ని వారికి తెలియజేస్తే దానిని వెంటనే పోలీస్ వారి దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. పోక్సో చట్టం, బాల్యవివాహాలు, ఈవ్ టీజింగ్, ఎం వి యాక్ట్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్ నేరాలపై సిఐ సుబ్బారావు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు నరసింహారావు, శివాజీ, నల్లూరి వెంకటేశ్వరరావు, బండి శీను, రాంబాబు, కాంతారావు, రంగారావు, వీరాస్వామి, భాస్కరశాస్త్రి, సంపూర్ణ, పద్మావతి, వీరారెడ్డి, సిలార్, సుబ్బారావు యాకోబు, శేషారావు పాల్గొన్నారు.

# 'ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను సస్పెండ్ చేయాలి'




పొదిలి, మేజర్‌న్యూస్: లంచాలు ఇస్తేనే యాంకర్ బిల్లులు చేస్తామంటున్న పొదిలి ఆర్డబ్ల్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ మండల సెక్రటరీ కె వెంకటరత్నం డిమాండ్ చేశారు.గత కొన్ని రోజులుగా పొదిలి ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై సోషల్ మీడియాలో వస్తున్న అవినీతి ఆరోపనలపై మండల సిపిఐ సెక్రటరీ కె.వెంకటరత్నం స్పందించారు. ఇటువంటి అవినీతి అధికారులపై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. అలాగే ఆర్డబ్ల్యూఎస్ లో కాంట్రాక్టు వర్కులు చేసే కాంట్రాక్టర్లకు గాని, ట్రాక్టర్లు పెట్టి వాటర్ సప్లై చేసే కాంట్రాక్టర్లకు గాని బిల్లులు పడేదే ఆరు నెలలకో సంవత్సరానికో బిల్లులు ప్రభుత్వం వేస్తుంటే, ఆ బిల్లులలో, మాకు 3 శాతం లేదా 5 శాతం కమిషన్ ఇవ్వమని లేదా మీ బిల్లులు చేయమని కాంట్రాక్టర్లను వేధిస్తూ, వారిని మానసికంగా మనోవేదనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొదిలి ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై, జిల్లాస్థాయి అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సిపిఐ పార్టీ కాంట్రాక్టర్లందరినీ కలుపుకొని ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# నవోదయలో ప్రతిభ కనపరచిన నివేదిత హైస్కూల్ విద్యార్థి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయిలో నిర్వహించిన నవోదయ విద్యాలయ సమితి పోటీ పరీక్షల్లో మండలంలోని నివేదిత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి పాలపర్తి చైతన్య నవోదయ ఎంట్రన్స్ పరీక్షల్లో అడ్మిషన్ సాధించాడని పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు, అకాడమిక్ డైరెక్టర్ వై సుబ్బరామిరెడ్డి అన్నారు. నివేదిత పాఠశాల విద్యార్థి పాలపర్తి చైతన్య నవోదయ ఎంట్రన్స్ పరీక్షల్లో అత్యధిక ప్రతిభ కనపరచి మంచి మార్కులతో అడ్మిషన్ సాధించాడని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పాల పర్తి చైతన్యను చైర్మన్ గోరంట్ల సుబ్బారావు, పాఠశాల ప్రిన్సిపాల్ పి.సుధాకర్, అకాడమిక్ డైరెక్టర్ వై.సుబ్బరామిరెడ్డి అభినందించారు. ఉత్తమ శిక్షణ నిచ్చిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందించారు. తమ ప్రయత్నానికి సహాయ సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైకాపా రాష్ట్ర వాలంటరీ వింగ్ జాయింట్ సెక్రెటరీగా చెన్నారెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాలంటరీ వింగ్ జాయింట్ సెక్రెటరీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొలమారి చెన్నారెడ్డి నియమితులయ్యారు. తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర వాలంటరీ విభాగం జాయింట్ సెక్రెటరీగా నియమించిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైకాపా జిల్లా ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు అన్నా వెంకట రాంబాబు, కేపీ నాగార్జున రెడ్డి, జంకె వెంకటరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనని, భవిష్యత్తులో వైకాపా బలోపేతానికి తన వంతు గట్టి గురిచేస్తానని హామీ ఇచ్చారు. వైకాపా రాష్ట్ర వాలంటరీ వింగ్ సెక్రటరీగా నియమితులైన గొలమారి చెన్నారెడ్డిని వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందించారు.

## 1 నుండి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభం

సిఎస్ పురం,మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ఏప్రిల్ 1వతేది నుండి సదరం స్లాట్ బుకింగ్ నమోదు ప్రారంభమవుతుందని ఎంపిడిఒ ఎల్.బ్రహ్మయ్య తెలిపారు. వికలాంగుల అభ్యర్థన మేరకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నట్లు అర్హత కలిగినవారు సదరం బుకింగ్ సమీప సచివాలయాలలో నమోదు చేసుకోవాలని మండల ప్రజలకు ఎంపిడిఓ తెలిపారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై సిబిఐ ఎంక్వయిరీ వేయాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: తూర్పుగోదావరి జిల్లా చాగల్లులో జరిగే క్రైస్తవ సభకు హాజరయ్యేందుకు సోమవారం సాయంత్రం ద్వి చక్ర వాహనంపై పాస్టర్ పగడాల ప్రవీణ్ మంగళవారం ఉదయం రాజమహేంద్రవరం సమీపంలోనే కొంతమూరు వద్ద రోడ్డు ప్రక్కన అనుమానాస్పదముగా పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతదేహం పడిపోయి ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది అని మార్టూరు పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు జేసన్ బాబు అన్నారు. అక్కడ ఉన్న పరిస్థితులను చూస్తే మతోన్మాదులు వారిని చంపి ఉంటారని అన్నారు. ఆంధ్ర తెలంగాణ ప్రాంతంలో క్రైస్తవ విధివిధానాలు గురించి బోధిస్తూ గొప్ప వ్యక్తిగా పేరు పొందిన ఆయన మరణించే కొద్ది రోజులు ముందు మతోన్మాదుల నుండి ప్రాణహాని ఉన్నదని చెప్పిన కొద్ది రోజులకు బైక్ యాక్సిడెంట్లో చనిపోవడం ఎన్నో అనుమానాలకు దారితీస్తుంది అని చెప్పారు. పాస్టర్ ప్రవీణ్ మృతి పై వెంటనే సిబిఐ ఎంక్వయిరీ వేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పాస్టర్ యూనియన్ సంఘం ర్యాలీ నిర్వహించారు.

## వైకాపా రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రెటరీగా పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రెటరీగా కుంచేపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరం సుభాష్ చంద్ర బోస్ రెడ్డి నియమితులయ్యారు. తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్రసోషల్ మీడియా సెక్రెటరీగా నియమించిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి,జిల్లా పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైకాపా జిల్లా ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు అన్నా వెంకట రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, జంకె వెంకటరెడ్డి, ఉడు ముల శ్రీనివాసరెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనని, భవిష్యత్తులో వైకాపా బలోపేతానికి తన వంతు గట్టి గురిచేస్తానని హామీ ఇచ్చారు. వైకాపా రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ సెక్రెటరీగా నియమి తులైన పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డిని వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందించారు.

## వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించిన కుటుంబాలకు జీవనోపాధి కల్పించండి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇటీవల వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించిన 25 కుటుంబాలకు జీవనోపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. గురు వారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహి ంచిన పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల కాలంలో ప్రకాశం జిల్లాకు చెందిన ఏడు కుటుంబాల వారిని వెట్టి చాకిరి నుండి విముక్తి కలిగింది. కొత్తపట్నం మండలంలోని ఆల్లూరు, ఈతముక్కల గ్రామాలకు చెందిన వేడు కుటుంబాలు పన్నాడు ఇల్లా చిలకలూరిపేట సమీపంలో జామాయిల్ తోటల్లో పనికి వెళ్లారు. వారి అమాయకత్వాన్ని అవసరాన్ని, పేదరికాన్ని అవకాశంగా చేసుకున్న యజమాని వారితో వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. గర్భిణులు, బాలింతలతో బలవంతంగా పని చేయిస్తున్నట్లు యానాది సంఘాల మహా కూటమి ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందిన కలెక్టర్ వారిని విడిపించి వారికి ఇలీఫ్ సర్టిఫికేట్స్ ఇవ్వడం, ప్రభుత్వం తరుపున నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. వారిని పునరావాసం కోసం అన్నీ ప్రభుత్వ సంస్థలు సహకరించుకొని వారి ఉపాధి, స్థిర నివాసం, వారి పిల్లల భవిష్యత్తు కోసం అందరూ కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో, డిఈవో, ఐసిడిసి పిడి, డిసిపివో, డిఎంహెచ్‌వో, ఐజేఎం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ఇరువవూరు రోడ్డులోని మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), షేక్.గౌష్ బాషా, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి రామారావు, కావేరి రసూల్, మార్నేని రామకృష్ణ, పందిటి హరీష్, షేక్ హాజీ గౌస్, ఆర్ఆర్ రఫీ, హజరత్, పత్తు మస్తాన్, హజరత్, ఖాజా రంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఐపియంలో పదోన్నతులను కల్పించాలి

### వినుకొండ రాజారావు

### సానుకూలంగా స్పందించిన కమిషనర్ వీరపాండ్యన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైద్య, ఆరోగ్యశాఖ శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐపియం డిపార్ట్ మెంట్‌లో ఎంతో కాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఐపియం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో గురువారం ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ జి. వీరపాండ్యన్‌ని కోరారు. మంగళగిరిలోని ప్రధాన కార్యాలయంలో కలసి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అర్హత ఉన్న ఉద్యోగుల పదోన్నతులపై సానుకూలంగా స్పందించిన కమిషనర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు, ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు యన్.భాస్కరరావు, జి.నాగేశ్వరరెడ్డి, యన్.వెంకట్రావు కె.రామకృష్ణ, వేమవరపు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం

### అంగన్వాడీ వర్కర్స్‌కి పోషన్ బి శిక్షణ తరగతులను ప్రారంభించిన మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





కొండపి/ టంగుటూరు/ తూర్పు నాయుడు పాలెం, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేస్తా మని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడు పాలెం ప్రభుత్వ పాఠశాలలో టంగుటూరు మండలానికి చెందిన అంగన్వాడి వర్కర్స్ కిఫోషన్ బీ పథకంపై నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, ఇతర జనాభాలో గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లల పోషణ స్థితి మెరుగుదలకు అదనపు పౌష్టికాహారం అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడు తుంద న్నారు. చిన్నారులకు ఆట,పాటలతో పాటు విద్యను అందిస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరాచేసిన గ్రోత్ మిషన్స్‌తో సరైన బరువులు, కొలతలు చూసి పిల్లల పరిస్థితిని అంగన్వాడి వర్కర్స్ తల్లి దండ్రులకు వివ రించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనే యస్వామి అన్నారు.

# భూముల రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి: జేసి గోపాలకృష్ణ



ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: జిల్లాలో భూముల రీ సర్వే వేగవంతంగా పగడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. గురువారం ఆయన యర్రగొండపాలెంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్‌తో కలసి సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బందితో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో భూముల రీసర్వేపై ప్రత్యేకశ్రద్ధ వహించి పగడ్బందీగా నిర్వహించాలన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూశాఖలో అతిముఖ్యమైన అంశం అన్నారు. ఎలాంటి జాప్యం నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రజలకు పౌర సేవలు సంతృప్తి స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేయాలన్నారు. రెవెన్యూ శాఖలో ఎక్కడ కూడా పెండింగ్‌అంశాలు లేకుండా చూడాలన్నారు. రికార్డులను సంతృప్తికరంగా ఎలాంటి లోటుపాటులు లేకుండా అప్డేట్ చేయాలన్నారు. ఇందుకు ఆయా తహసిల్దార్ విఆర్వోలు బాధ్యత వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖా స్తులను ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చిత సమాధానం ఇవ్వాలని సూచించారు. అనంతరం పలువురు బాధితులు నుండి అర్జీలు స్వీక రించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శైలేంద్ర కుమార్, డిప్యూటీ తహసిల్దార్ నాలగటి మల్లికార్జున నాయుడు, విఆర్వోలు, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

### జనసేన ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కంది రవిశంకర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: టీం రాంచరణ్ సభ్యులు కళ్యాణ్ ముత్యాల, అయినాబత్తిని రాహుల్ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు లోని నవ్య బ్లడ్ బ్యాంక్‌లో మెగా పవర్ స్టార్ రాం చరణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రవిశంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ ముఖ్య అతిధిగా కేక్‌కట్ చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈసందర్భంగా కంది రవిశంకర్ మాట్లాడుతూ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా వారి తండ్రి బాటలోనే ప్రజలకు మరింత సేవ చేయాలని, చిత్ర రంగంలో కూడా ఇంకా ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు చనపతి రాంబాబు, అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు చెన్ను నరేష్, జన సేన నాయకులు తాళ్లూరి సాయి కుమార్, ఆనంద్ నాయుడు, తాడి దానమూర్తి, అంజి తోట, పసుపులేటి శ్రీను, శాలు, వసంత్ నాయుడు, మనోజ్ నాయుడు, పవన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: రాజమండ్రిలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పోలీసులు దర్యాప్తు చేసి ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని మార్కా పురం టౌన్, రూలర్ పాస్టర్స్ ఫెలోషిప్ సొసైటీ వారి ఆధ్వ ర్యంలో గురువారం పట్టణంలోని హెబ్రోన్ ప్రార్థన మందిరంలో పాస్టర్ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమా వేశంలో ముఖ్య అతిథులుగా పాస్టర్ కిట్టు రాజేంద్ర మాట్లాడుతూ మృతి చెందిన పాస్టర్ కుటుంబానికి ఆదరణ కలగాలని పాస్టర్లందరూ ప్రాధాన్ నిర్వహించారు. ఈ సమావేశంలో పాస్టర్ల సంఘం అధ్యక్షులు టీ.ఇర్మియ, సెక్రెటరీ జె.జాన్, జాయింట్ సెక్రెటరీ డి.దేవయ్య, ట్రెజరర్ కె.మనోహర్, పీటర్ పాస్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జార్జ్ ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్




మార్కాపురం, మేజర్‌న్యూస్: జార్జ్ ఫార్మసీ కళాశా లలో దివిస్ లెబరేటరీస్ లిమిటెడ్ సంస్థచే క్యాంపస్ డ్రైవ్ నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం 31వ తేదీ, సోమవారం జరగనుంది. ఈ సందర్భంగా, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. డాక్టర్ సతీష్ మాట్లాడుతూ, దివిస్ లేబరేటరీస్ ఫార్మాస్యూ టికల్ రంగంలో ఒక ప్రముఖ సంస్థ. ఈ క్యాంపస్ డ్రైవ్ నిరుద్యోగ యువతకు ఒక గొప్ప అవకాశం. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై. రాజా జయరావు ఈ డ్రైవ్‌లోబీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బీ.ఎస్సీ (కెమిస్ట్రీ), ఎం.ఎస్సీ మరియు బీ.టెక్ విద్యార్థులు పాల్గొనే అర్హత కలిగి ఉన్నారని తెలిపారు.2021 నుండి 2024లో ఉత్తీ ర్ణులైన విద్యార్థులు ఈ ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై. రాజా జయరావు, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సునీత, డాక్టర్ అశోక్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాయితీపై గడ్డి జొన్న విత్తనాల పంపిణి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కొనకనమిట్ల పశు వైద్యాశాల పరిధిలోని పశు పోషకు లకు 75శాతం రాయితీపై గడ్డి జొన్న విత్తనాలు పంపిణీని గురువారం స్థానిక పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి అమూల్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్వింటా గడ్డిజొన్న విత్తనాలు మంజూరయ్యాయని, బోరు ఉన్న పశుపోషకులకు ఈ విత్తనాలు రాయితీ పై అందిస్తున్నన్నట్టు చెప్పారు.అసలు ధర కేజీ రు. 92 లు ఉందని, రాయితీ పోను మిగిలిన సొమ్ము చెల్లించాలి.ఈకార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ పూర్ణచంద్రరావు, మహబూబ్‌భాష, సబార్డినేటు నాగార్జున రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ సభ్యునిగా నబీ ఎన్నిక

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కో-అప్టేడ్ సభ్యునిగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన సయ్యద్ నబీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యులు డొక్కు నాగ కుమారి ప్రతిపాదించగా, కౌతరపు పద్మావతి బలపరచగా సయ్యద్ నబి నామినేషన్ దాఖలు చేశారు. ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి ప్రతిపాదించగా, వెల్లటూరు ఎంపీటీసీ కుమారి భాయ్ ధారావత్ బలపరచగా సయ్యద్ సిరాజుద్దీన్ నామినేషన్ దాఖలు చేశారు.ఇరువురు నామినేషన్ లు దాఖలు చేయగా నామినేషన్ సక్రమంగా ఉన్నట్టు ఎన్నికల అధికారి తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు సయ్యద్ సిరాజుద్దీన్ తన నామినేషన్ ను ఉపసంహరించుకున్నారు.సయ్యద్ సిరాజుద్దీన్ విత్ డ్రా చేసుకోవడంతో నబి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట అనంతరం ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, పలువురు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్న సభలో ఎన్నికల అధికారి డాక్టర్ వేణుగోపాల్ నబి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.అనంతరం ఎన్నికైన నబీ చేత ప్రమాణ పత్రం చదివించారు.

## మెగా రక్తదాన శిబిరం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సినీ నటుడు రామ్ చరణ్ తేజ్ 40వ జన్మదినం సందర్భంగా చిరంజీవి యువత ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు విష్ణుమొలకల చంద్రమోహన్ ఆధ్వర్యంలో బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గొట్టిపాటి శ్రీకృష్ణ, తాడి కళ్యాణచక్రవర్తి, దుర్గా,బిప్లాబ్, సంతను సర్కార్ రక్తదానం చేయగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.సిద్ధార్థ, డా. కోటేశ్వరరావు, టెక్నిషియన్స్ ఆర్.శ్రీనివాసరావు, చిరంజీవి యువత నాయకులు పడమటి ధర్మారావు,మాడా రామకృష్ణ,తిమ్మన శేషు అభిమానులు పాల్గొన్నారు.

## వాటర్ బెల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఈఓ బి సుధాకర్‌రావు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ప్రతిష్టాత్మంగా చేపట్టబడిన వాటర్ బెల్ కార్యక్రమంలో భాగంగా స్థానిక నంబూరి వారి పాలెం లో గల ఎంపీపీ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎంఈఓ బి సుధాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 70 మంది విద్యార్థిని విద్యార్థులకు ఇండియా ఎంపవర్మెంట్ అండ్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఉచితముగా వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ వాటర్ బెల్ అనేది విద్యార్థులకు నీటిని తాగేందుకు పాఠశాల సమయంలో విరామం ఇచ్చే ఒక సమయ సూచికగా పనిచేస్తుందన్నారు. ఇది విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యం పరిరక్షణకు ఎంతో ముఖ్యమైన కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. ఐ ఈ ఈ ఆర్ డి స్వచ్ఛంద సేవా సంస్థ వారు విద్యార్థులకు ఉచితంగా వాటర్ బాటిల్ ఇవ్వటం అభినందనీయమన్నారు.

# ఏ సిఐ ఎన్ ఎస్ పి హెచ్ అంతర్జాతీయ సదస్సు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం, ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, అమరావతి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏఐ-డ్రివెన్ కెమిస్ట్రీ: ఇన్నొవేషన్స్ ఇన్ నెక్స్ట్ జనరేషన్ స్మార్ట్ మెటీరియల్స్, ఫార్మాస్యూటికల్స్ అండ్ హెల్త్‌కేర్ అంతర్జాతీయ సదస్సు మార్చి 27-29, 2025 వరకు బాపట్ల ఇంజినీరింగ్ కళాశయంలో జరుగుతోంది. ఈ సందర్భంగా మార్చి 27, 2025 న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మనం నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. రామదేవి ముఖ్య అతిథులుగా హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా డా. ఎల్. గిరి బాబు (సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, సి.ఎస్.ఐ.ఆర్ ఐ ఐ సి హైదరాబాద్), ప్రొఫెసర్ డా. టి.ఈ. గోపాలకృష్ణ మూర్తి (ప్రిన్సిపాల్, బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, బాపట్ల), డా. ఎస్. సోమేశ్వరరావు (అసోసియేట్ ప్రొఫెసర్, స్పెషల్ సెంటర్ ఫర్ మాలిక్యులర్ మెడిసిన్, జే ఎన్ యు న్యూఢిల్లీ), డా. బి. రత్న సునీల్ (అసోసియేట్ రీసెర్చ్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజినీరింగ్, ప్రిన్స్ మొహమ్మద్ బిన్ ఫహద్ యూనివర్సిటీ, అల్ ఖోబర్, సౌదీ అరేబియా) హాజరై తమ విలువైన సందేశాలను అందించారు. ఈ అంతర్జాతీయ సదస్సులో 220 మంది పైగా పరిశోధకులు, విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. వివిధ రాష్ట్రాల నుండి పరిశోధకులు హాజరై తమ పరిశోధన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్ ప్రొసీడింగ్స్ బుక్ ను బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు విడుదల చేశారు. ఇందులో అహ్వానిత ఉపన్యాసాలు, ఒరల్, పోస్టర్ ప్రెజెంటేషన్ల సారాంశాలు, పూర్తిస్థాయి పరిశోధన పత్రాలు కూడా పొందుపరిచారు. కీ నోట్ స్పీకర్, సైంటిస్ట్ ఎల్. గిరి బాబు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ఆధారిత రసాయన పరిశోధన రసాయన శాస్త్రం, మెడిసిన్, మెటీరియల్స్ సైన్స్, ఫార్మాస్యూటికల్స్ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తోంది. ప్రత్యేకించి కొత్త ఔషధాల అభివృద్ధిలో ఏఐ తో కూడిన గణనీయమైన పరిశోధనలు అత్యంత వేగంగా, ఖచ్చితంగా జరగడానికి సహాయపడతాయి. స్మార్ట్ మెటీరియల్స్ రూపకల్పనలో ఏ ఐ వినియోగం భవిష్యత్తు పరిశోధనలకు గొప్ప మార్గదర్శిగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ సదస్సు ద్వారా



శాస్త్రవేత్తలు, పరిశోధకులు కృత్రిమ మేధస్సు ను రసాయన శాస్త్రంలో ఎలా వినియోగించుకోవచ్చు అనే అంశాన్ని చర్చించనున్నారు. ఇది పరిశోధకులకు ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. మనం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు విద్యార్థులకు, పరిశోధకులకు సాంకేతిక విజ్ఞానం పెంచేందుకు ఉత్తమ వేదికని అభిప్రాయపడ్డారు. డా. ఎన్. రామదేవి మాట్లాడుతూ ఏఐ ఆధారిత రసాయన పరిశోధన భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి కలిగినది. విద్యార్థులు, పరిశోధకులు దీని ద్వారా కొత్త ఆవిష్కరణలను అర్థం చేసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమల ప్రతినిధులు, ఇతర విద్యాసంస్థల పరిశోధకులు పాల్గొన్నారు. సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కళాశాల వర్గాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సుకు డా. చెన్నంశెట్టి సుబ్రమణ్యం కన్వీనర్, డా. వి. మాధవరావు సహ-కన్వీనర్, డా. కె. ప్రసాదరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వ్యవహరించారు.

## వ్యవసాయ కళాశాల ద్వారా మార్కెట్ అనుసంధానాల సందర్శన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు లోని కేంద్ర ప్రభుత్వ గిడ్డంగుల సంస్థకు రైతులకు సందర్శన కార్యక్రమం నిర్వహించబడింది. మార్కెట్ అనుసంధానాల సందర్శనలో భాగంగా రైతులకు అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. సంస్థ టెక్నీకల్ ఆఫీసర్ శ్రీనివాస్ రైతులు నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న తమ వ్యవసాయ ఉత్పత్తులను తమ సంస్థ గోదాములలో సబ్సిడీపై నిల్వ చేసుకోవచ్చని, అంతేకాకుండా తాము జారీ చేసిన నిల్వ రశీదును బ్యాంకులలో తనఖా పెట్టి రుణ సదుపాయం కూడా పొందవచ్చని తెలిపారు. ప్రస్తుత సీజనులో తాము కందులను క్వింటాకు 7500 రూపాయలు చొప్పున చెల్లించి సమీకరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒంగోలులోని భారత ఆహార సంస్థను సందర్శించే అవకాశాన్ని కూడా రైతులకు వ్యవసాయ కళాశాల కల్పించింది. ఈ సంస్థ ధాన్య సేకరణ చేసే విధానంపై రైతులకు అవగాహనను సంస్థకు



చెందిన వెంకటేశం ద్వారా కల్పించింది. షెడ్ ఇంచార్జి శివాజీ రావు సంస్థ విధులను వివరించగా చికోజీ నాయక్ ఆహార ఉత్పత్తులను శాస్త్రీయ పద్ధతులలో సంస్థ గోదాములలో నిల్వ చేసే విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో కో ఆర్డినేటర్ తంగరాజ్, టెక్నికల్ మేనేజర్ తంగప్రభు, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ రామ్ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ జయరాజు, వ్యవసాయ కళాశాల ఆర్థిక విభాగ అధినేత డా.కె.యస్.ఆర్.పాల్, ప్రొఫెసర్ డా. యస్.హైమ జ్యోతి,విభాగ సహాధ్యాయులైన డా.కె.సుశీల, డా. బి.అపర్ణ, డా.వి.సీతారాం బాబు,పి.హెచ్.డి., పి.జి. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కూటమి నాయకులు ఆర్థికసాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన నలుమోలు అర్జునరావు కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటామని ఆర్థికసాయంను జనసేన తెలుగుదేశం నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో మాడసాని బాలాజీ, ఏమినేని శంకర్, పమిడిపోయిన శ్రీనివాసరావు,మైల శ్రీనివాసరావు, ఐ రఘునాథ ప్రసాద్, ఎం రామకృష్ణ, మాడసాని శ్రీనివాసరావు, నలుమూలు కృష్ణమూర్తి, మన్యం సాంబయ్య, ఏమినేని ముసలయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పగడాల మృతి అనుమానస్పదం: ఎమ్మార్పీఎస్

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: రాజమండ్రి దివాన్ చెరువు కొంతమూరు జాతీయ రహదారిపై ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు.పక్కనే బైకు ఉండటంతో బైక్ ప్రమాదంలో ప్రవీణ్ పగడాల చనిపోయినట్లు తొలిత భావించారు. అయితే ప్రవీణ్ పగడాల శరీరంపై గాయాలు కనిపించాయంటూ ఆయన అనుచరులు ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ కుమార్ అన్నారు.ఏది ఏమైనా పోలీసులు కేసును తేల్చే వరకు ఒక క్లారిటీ వచ్చేలా కనిపించడం లేదు సమయం గడిచే కొద్దీ పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి పై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రవీణ్ పగడాల మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, పాస్టర్లు సంయుక్తంగా బుధవారం పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గర్నెపూడి వినయ్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతిపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని బైక్ నడుపుతూ చనిపోతే కచ్చితంగా హెల్మెట్ డ్యామేజ్ అవుతుందని కానీ ప్రవీణ్ పగడాల పెట్టుకున్న హెల్మెంట్ కి ఏమీ కాలేదన్నారు. ప్రమాద స్థలంలోనే అది పడిపోయిందని చెప్పారు. పైగా ప్రమాద స్థలంలో ఒక చెక్క ముక్క కూడా కనపడుతుందని దానిపై కూడా రక్తపు మరకలు ఉన్నాయని తెలిపారు. దీంతో ప్రవీణ్ పగడాల పెదాలపై గాయాలు ఉండటం అవి ప్రమాదం జరిగినప్పుడు తగిన దెబ్బల్లాగా లేకపోవడంతో కచ్చితంగా దాడి జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రవీణ్ పగడాల మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ఆదేశించడం హర్షనేయమన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సుందర్ రాజు,ప్రవీణ్ కుమార్, పగులయ్య, వెంకటయ్య,రామ్మూర్తి నాయక్,రామయ్య, ఏసేబు,గాంధీ,డేవిడ్,ఎమ్మార్పీఎస్ నాయకులు నెహేమియా, బాబు,ఇమ్మనియేలు,మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్,క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్ న్యూస్.అగ్ని ప్రమాదం సంభవించి కట్టు బట్టలతో రోడ్డుపై నిలిచిన బాధిత కుటుంబానికి తమ వంతు అండగా నిలుస్తామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ అన్నారు. కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన నలమోలు అర్జునరావు ఇల్లు మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇల్లు కాలిపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డు మీద ఉన్న బాధితులకు ఆర్థిక సహాయం అందజేయటం జరిగినది అన్నారు. రాత్రి సమయంలో ప్రమాదం సంభవించడం వలన ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రోడ్డుపై నిలుచున్నామని, ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం, 10 సవర్ల బంగారం అగ్నికి ఆహుతి అయినాయని అన్నారు. బాధితులకు మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు నందిపాటి శ్రీరాం సునీల్, మాడసాని బాలాజీ, విన్నకోట శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆధార్ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని మిరియంపల్లి, లేళ్ళపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూ ఆధార్ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమము నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.నీరజ మాట్లాడుతూ పట్టాదారు పాస్ బుక్ ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా '11అంకెల యునిక్ ఐడి'ని నమోదు చేసుకోవలసిందిగా తెలియజేశారు. ఈ భూ ఆధారిత గుర్తింపు కార్డు ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వార లభ్యమయే పి.యం.కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల భీమ, పంట రుణాలపై వడ్డీ రాయితీ, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, ప్రకృతి వైపరీత్యాల వాళ్ళ వంట నష్టం జరిగితే సత్వర పరిహారం అందుతుంది అని తెలియజేశారు. కందుల కొనుగోలు ప్రారంభమైన నందున మండలంలోని కంది రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద సీఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర రూ.7,550లకు తమ కందులను విక్రయించుకోవలసినదిగా రైతు సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.నీరజ గారు మరియు ఏఈఓ డి.ధనేశ్వర్ నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్, బాదుల్లా, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధితుడికి అన్నా పరామర్శ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైస్సార్సీపీ నాయకులు తను బుద్ధి వెంకటేశ్వరరెడ్డికి చెందిన పెయింట్ దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు హుటాహుటిన వెళ్లి ప్రమాదం జరిగిన తీరు, నష్టం గురించి వాకబు చేశారు. బాధితుడు వెంకటేశ్వరరెడ్డితో మాట్లాడారు.

## నారాయణరెడ్డిని పరామర్శించిన అన్నా



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని రాయవరం గ్రామం నందు మాజి ఎంపీటీసీ సభ్యులు దొడ్డ నారాయణరెడ్డి ఇటీవల కాలంలో గుండె సంబంధిత జబ్బుతో బాధపడుతు హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న అనంతరం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న నారాయణరెడ్డిని పరామర్శించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమనవ్వయకర్త అన్నా రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాకాని గోవర్ధన్ రెడ్డిపై అక్రమ కేసులు: జెసిఎస్ మండల కన్వీనర్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కాకాని గోవర్ధన్ రెడ్డిపై అక్రమ కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వం దుర్మా ర్గపు చర్యని వైఎస్ఆర్సిపి జెసిఎస్ మండల కన్వీనర్ వెలిచర్ల ధనకోటి గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ప్రశ్నించే హక్కును కోల్పోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని, ప్రతిపక్షంలో ఉన్న నాయకుల గొంతు నొక్కే విధంగా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వానికి త్వరలోనే రాష్ట్రంలోని ప్రజలందరూ బుద్ధి చెబుతారని, సూపర్ సిక్స్ పథకాలను ఆచరణలో పెట్టకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాం గం అమలు చేస్తుందని, ప్రజలందరూ గమనిస్తూన్నారని, మేధావులు, కమ్యూనిస్టులు అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగ విధానాన్ని ఖండించాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టడం, ఈ పాలన ఎంతోకాలం కొనసాగదని తెలిపారు.

## సాయిబాబా ఆశ్రమంలో అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్: పొదిలి రోడ్డులోని టీచర్స్ కాలనీకి చెందిన కీర్తిశేషులు వాకా అఖిల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. దర్శి కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులు ఆయన తండ్రి జనార్ధన్ రెడ్డి, తల్లి సుధారాణి, వాకా రోహిత, వాకా వెంకట రమణమ్మ, నిర్వాహకులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూములు పంచాలి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, సాగు భూములు పంచాలని ప్రకాశం జిల్లా సీపీఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ సమితి సమావేశం రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఢాకాల పుల్లయ్య అధ్యక్షతన బేస్తవారిపేటలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంఎల్ నారాయణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలను ఆదుకోవాలని ఉద్యమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉద్యమాలకు ఆటంకం కలిగించినా వేల మంది పేదలు ఈ ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఒక సెంటు, సెంటున్నర స్థలాలను ఇళ్ల నిర్మాణం కోసం కేటాయిస్తే అవి ప్రజలకు పెద్దగా ఉపయోగపడలేదని, ఆనాడే కమ్యూనిస్టు పార్టీలు ఉద్యమించినా వారు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల మేరకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా గ్రామ శాఖలు, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర మహాసభల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి కె.వెంకటరమణ, సహాయ కార్యదర్శి ఊరు మార్పు జోసెఫ్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆర్.యోగయ్య, కంబం మండల కార్యదర్శి ఏలం శ్రీనివాసులు, ఎం.కొండయ్య, రైతు సంఘం అధ్యక్షులు జె.అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని గిద్దలూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ భాస్కర్ రావుకి గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే ఆరోన్ మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ కేంద్రమైన గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ కాలేజీ లేకపోవడంతో పేద ప్రజల పిల్లలు చదువులకు దూరం అవుతున్నారని, ప్రైవేటు కాలేజీల విపరీతమైన ఫీజులు చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రైవేటు కాలేజీలు నిబంధనలకు విరుద్ధంగా పిల్లల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. గిద్దలూరులో ప్రభుత్వ కాలేజీ లేకపోవడంతో అన్ని జూనియర్ ,డిగ్రీ కాలేజీలు సిండికేట్‌గా ఏర్పడి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజు వసూలు చేస్తున్నారు తెలిపారు. త్వరిగగతిన గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలనీ ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు డి.తేజ, బి.ఈశ్వర్, అంజన్ కుమార్, శశిధర్, కుమార్, నవీన్, పవిత్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేసేటప్పుడు నామిని పేరు తప్పనిసరి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం, మేజర్ న్యూస్: బ్యాంకులలో ఖాతాలు ఓపెన్ చేసినప్పుడు వారి పేరుతో పాటు నామిని పేరు కూడా చెప్పి ఖాతా ఓపెన్ చేసుకోవాలని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శివకృష్ణ తెలిపారు. డి ఈ ఏ పండ్ ఆర్బిఐ వారి సౌజన్యంతో డి ఈ ఏ ఫండ్ ద్వారా గురువారం నిజాంపట్నం షాదీ ఖానా లో ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అవార్డు ఎన్జీవో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శివకృష్ణ పాల్గొని మాట్లాడుతూ మీరు బ్యాంకులలో సేవింగ్ మరియు ఫిక్సిడ్ డిపాజిట్ చేసేటప్పుడు నామిని పేరు కూడా జతపరచాలని లేకుంటే పొరపాటున మీరు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎడల వారి అకౌంట్లో డబ్బులు ఆగిపోతాయన్నారు. మరియు ఏటీఎం కార్డు కూడా తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు ఏటీఎం కార్డు వల్ల ప్రయోజనాలు ఉన్నాయని ఏటీఎం కార్డు ఉన్నవారికి ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు 90 రోజులు ఒక్కసారైనా ఏటీఎం వాడితే వారికి ప్రమాద బీమా తరుపున రెండు లక్షల నుండి 5 లక్షల వరకు వస్తుందన్నారు. మరియు మరో ముఖ్య అతిథులు తాసిల్దార్ షాకీర్ పాషా, ఎస్సై కే. తిరుపతిరావు మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి ప్రజలు, విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు, మీ యొక్క సెల్ ఫోన్ లో అవసరమైన యాప్ లనే ఉపయోగించుకోవాలని తెలియని యాప్ ల జోలికి వెళితే మీ అకౌంట్లో ఉన్న డబ్బులు పోతాయని సూచించారు. ఈ సందర్భంగా కళా జాతర బృందంతో ప్రదర్శనలు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మరియు కోస్టల్ బ్యాంక్ మేనేజర్లు రవీంద్ర కుమార్, చంద్రకుమార్, ఈవోపీఆర్డి రవిశంకర్, స్థానిక సర్పంచ్ కట్టా పోలేరమ్మ, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

- క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు
- సిఐ వై.రామారావు



దర్శి, మేజర్‌న్యూస్: యువత జూదరులకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని దర్శి సిఐ వై.రామారావు కోరారు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్నా తరుణంలో కొంతమంది యువత ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, బెట్టింగ్ అనేది చాలా ప్రమాదకరమైనటువంటిదని సిఐ అన్నారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడి యువతతో బెట్టింగులు పెట్టించడం, బెట్టింగులు కాయడం చేసినట్లయితే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో క్రికెట్ బెట్టింగులకు పాల్పడిన వారి పైన పోలీస్ యంత్రాంగము పూర్తిస్థాయిలో నిఘా ఉంచడమైనద నన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రస్తుతం పరీక్షలు కాబట్టి అందరూ కూడా శ్రద్ధగా మీ మీ పరీక్షలు రాసి మంచి మార్క్ లు సంపాదించుకోవాలి అంతేగాని చెడు వ్యసనాలకు అలవాటు పడి క్రికెట్ బెట్టింగులు ఆన్లైన్లోనూ, నేరుగాను కాయడము చేశారంటే మీ తల్లిదండ్రులను మోసం చేసినట్లే అవుతుందని అన్నారు. ఇందులో భాగంగా దర్శి పట్టణంలో ఆకస్మికంగా యువత ఎక్కువగా ఉండే ప్రాంతాలైన టీ స్టాల్స్, టిఫిన్ సెంటర్స్ స్కూల్ కాలేజీ జోన్లలో ఆకస్మికంగా తనిఖీ చేసి కొంతమంది కుర్రవాళ్ళ ఫోన్లలో ఏదైనా ఆన్లైన్ గేమింగ్ యాప్‌లు ఉన్నాయేమోనని తనిఖీ చేశారు. యువతకు కౌన్సిలింగ్ ఇచ్చారు.



## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

బల్లికురవ, మేజర్‌న్యూస్: వేసవి కాలం భూసార పరీక్షలకు అనుకూలం కాబట్టి రైతులందరు భూసార పరీక్షలు చేయించుకోవాలని ఎఓ కుమారి తెలిపారు. గురువారం మండలంలోని కూకట్లపల్లి, గొర్రెపాడు గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడుకోవాలని, అధిక రసాయనిక ఎరువులు వాడటం వలన భూసారం దెబ్బతింటుందన్నారు. పచ్చి రొట్ట ఎరువు, పశువుల ఎరువు వాడి భూసారం పెంచుకోవాలన్నారు. పంటమార్పిడి చేయడం వలన చీడ పీడల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. ఏప్రిల్ మొదటి నుండి రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణం గా ధాన్యాన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా తేమ శాతం 17శాతం ఉండి, మట్టి పెళ్ళలు, రాళ్లు, తాలు లేకుండా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాడు సర్పంచ్ ముండ్రు చిన దానయ్య, విఎఎలు వెంకటేశ్వర్లు, ప్రసన్న, పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నిజాంపట్నం పంచాయతీ పరిధిలో కొన్ని గ్రామాలకు తాగునీటి కష్టాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం పంచాయితీ పరిధిలోని తోట్లబారు, హరిజనవాడ, మిరియాలవారిపాలెం, గ్రామాలలో గత మూడు రోజుల నుండి రక్షిత త్రాగునీటి పథకం ద్వారా వచ్చే నీరు గ్రామ లకు చుక్క నీరు అందడం లేదని దీనివల్ల త్రాగునీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వేసవికాలం ప్రారంభంలోని పంచాయితీలో అధికారులు త్రాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకోలేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న త్రాగునీటి సమస్యను తీర్చలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ క్రమంలో ప్రజల త్రాగునీటి సమస్యలు మరియు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ దృష్టిలో పెట్టుకుని ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, హరినాథ్ బాబు ఆధ్వర్యంలో ఎంపీటీసీ నాజర్ ఖాన్ గురువారం ట్యాంకర్ల ద్వారా ఆ గ్రామాలకు త్రాగునీటిని అందించారు. వివరణఃఈ విషయంపై నిజాంపట్నంపంచాయితీ కార్యదర్శి ఎం .శ్రీనివాసరావుని వివరణ కోరగా పంచాయితీ త్రాగునీటి చెరువు దగ్గర విద్యుత్ బ్రేక్అవుటమం వలన ఆ మూడుగ్రామలకు వచ్చే త్రాగునీటి పైపు లైను అంతరాయం ఏర్పడి ఒక్కరోజు మాత్రమే నీరు అందలేదని మరసటి రోజు నుండి గ్రామ ప్రజలకు నీరు అందించటం జరిగిందని ఆయన తెలియజేశారు.

## సైనిక సంక్షేమ రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ సంఘానికి రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నుకోబడిన కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు ను బాపట్ల పట్టణంలోని ఆయన కార్యాలయంలో బాపట్ల కాపు సేవా సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు ,కాపు సంఘం పెద్దలు ఉమ్మడి శెట్టి శ్రీనివాసరావు, పాలెం సుబ్బారావు, కోటికలపూడి సురేష్, ఇనపగోళ్ళ రంగారావు, భీమా వెంకట కోటేశ్వర రావు, సుంకర శేషగిరి రావు, తాడివాక రుఖ్మధర రావుతదితరులు తాండ్రకు పూలమాలలు శాలువా తో ఘనంగా సన్మానించారు.



## దేవస్థానానికి ప్రసాదం కప్పులు అందజేత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె సమీపంలో తిరుమలకొండపై వెలసిన చారిత్రాత్మక పురాతన మహిమాన్వితమైన పుణ్యక్షేత్రం శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానం దర్శించుకును భక్తులకు ప్లాస్టిక్ రహిత ప్రసాదం కప్పులు(దోన్నలు) జినుగువారిపల్లె గ్రామానికి చెందిన పత్తి పెదవెలుగొండయ్య ధర్మపత్ని పత్తిజయమ్మ దేవస్థానం స్వామివారి సేవకులు రామ్మూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వస్తువులు నిషేదించి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి దేవస్థానం వచ్చు భక్తులకు దోన్నలు అందజేసిన పత్తి జయమ్మకు అభినందనలు తెలుపుతున్నట్లు ప్రతిఒక్కరు ప్లాస్టిక్ నిషేధించాలని పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## దైవజనులు ప్రవీణ్ పగడాల మృతిపై విచారణ చేపట్టాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 24వ తేదీన దైవజనులు ప్రవీణ్ పగడాల రోడ్డు ప్రమాదంలో మరణించారు. రెండు తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సమాజములు దైవ జనుడు ప్రవీణ్ పగడాల మృతి అనుమానాస్పదముగా భావించి ఈ విషయమై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాల్సినదిగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టియున్నారు. ఈ తరుణంలో క్లొపేట క్రిష్టియన్ యూత్ అసోసియేషన్ సీసివైయే ఆధ్వర్యంలో ప్రవీణ్ పగడాల మృతి గురించి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర న్యాయ విచారణ జరిపించులాగున, వారి కుటుంబ ఆదరణ నిమిత్తము గురువారం రాత్రి 7:45 గంటలకు క్లొపేట ఆడిటోరియం ప్రాంగణంలో కొవ్వొత్తులతో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహించి దైవజనులు ప్రవీణ్ పగడాల విడిచి వెళ్లిన కుటుంబ సభ్యుల ఆదరణ నిమిత్తము ప్రార్ధనలు జరిపాము . ఈ కార్యక్రమంలో సీసీవైఏ ప్రెసి డె ఓంట్ గూడూరి ప్రశాంత్ ,కార్యదర్శి డా.రాజ్ విమల్, గుర్రాల ట్రెజరర్ కెఆర్టి పాల్, టి.జయజీత్ బాబు, శుభాకర్, తేళ్ళ ప్రేమ్ చంద్ర రావు, ఎద్దు శశి కాంత్, గంగవరపు సందీప్, గంగవరపు సందీర్, పట్రా ఐజక్, తదితర పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులు రంగారావుకు మాతృ వియోగం



దర్శి, మేజర్‌న్యూస్: దరిశి సిపియం నాయ కులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తాండవ రంగారావు మాతృమూర్తి తాండవ మంగమ్మ ఆనారోగ్యంతో గురు వారం సందువారిపాలెం లోని నివాసంలో మరణించారు. మంగమ్మ నలుగురు పిల్లలు పెద్ద కుమారుడైన తాండవ రంగారావు దరిశి నియోజక వర్గంలో సిపియం పార్టీ నాయకులుగా గత 30 సంవత్సరాలుగా అనేక పోరా టాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు దరిశి సందు వారిపాలెంలో అంత్యక్రి ఓయలు జరుగుతాయని తాండవ రంగారావు, కుటుంబ సభ్యులు తెలిపారు.

# అక్రమంగా మట్టి తరలింపు

- చోద్యం చూస్తున్న అధికారులు
- రహదార్లపై కుప్పతిప్పలుగా జారిపడ్డ మట్టితో తరచూ ప్రమాదాలు

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో లక్షలాది రూపాయిల విలువగల మట్టిని అక్రమంగా తరలిస్తున్న వైనం ఈ ప్రాంతంలో గత కొన్నాళ్ళుగా జరుగుతోంది. మండల పరిధిలోని సిరిపూడి, కమ్మవారిపాలెం, ఈదుపల్లి తదితర గ్రామాల్లో రాత్రికి రాత్రే అక్రమంగా మట్టిని తరలిస్తున్నా రెవెన్యూ, పోలీసు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటంతో ప్రజలు బాహాటంగానే తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇటీవల మట్టి తరలిస్తున్న సమయంలో రేపల్లె-బాపట్ల ఆర్ అండ్ బి రహదారిపై ఈదుపల్లి అడ్డరోడ్డు వద్ద గుట్టలుగుట్టలుగా జిగట మట్టి జారిపడటంతో రాత్రి సమయాల్లో ఇది గమనించని పలువురు ద్విచక్రవాహన చోదకుల వాహనాలకు ఈ మట్టి చుట్టుకుని అదుపుతప్పి జారిపడటంతో తీవ్రగాయాలయ్యాయి. సంవత్సరంలో రెండు పంటలు పండే పొలాలతోపాటు పంట కాల్వలు, మురుగు కాల్వ కట్టలు అక్రమార్కులకు లక్షలాది రూపాయిలు సంపాదించుకునే అవకాశాన్ని వరంగా మార్చుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలింపు చేస్తున్నా సంబంధిత అధికారులు అలాంటి వారిని గుర్తించి వారిపై ఎలాంటి



చర్యలు చేపట్టకపోవటం పట్ల ప్రజలు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తూ మండిపడుతున్నారు. ఇదిలా వుండగా గురువారం మండలంలోని సిరిపూడి శివారుల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్థానిక ఎస్ఐ భార్గవ్ స్వాధీనం చేసికొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు నిర్ధారించిన భార్గవ్ ఆ ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని మండల తహశీల్దారుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా మట్టిని తరలించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సీఎం పర్యటన బందోబస్తు విధులపై దిశా నిర్దేశం చేసిన ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఏప్రిల్ ఒకటవ తేదీ పర్చూరు నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి లు చినగంజాం మండలం, పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం గ్రామంలో జిల్లా అధికారులతో కలిసి పర్యటించారు. హెలీప్యాడ్ స్థలాన్ని, సభా ప్రాంగణాన్ని, పెన్షన్ల పంపిణీ లబ్ధిదారుల గృహాలను, కార్యకర్తలతో సమావేశం నిర్వహించు ప్రదేశాన్ని, విఐపి వాహనాల పార్కింగ్ స్థలాన్ని, కాన్వాయ్ వెళ్ళు మార్గాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పర్యటనలో భాగంగా వివిధ శాఖ అధికారులు నిర్వహించవలసిన విధులు గురించి దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులకు కేటాయించి విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో



కొత్తగొల్లపాలెం గ్రామంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూట్ బందోబస్తు విధులు కీలకమన్నారు. పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ నిబద్ధతో విధులు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద, సభ ప్రాంగణంలో పటిష్ట బారికెట్స్ ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, చీరాల డిఎస్పీ మోయిన్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ ,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి , డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సిఐ రమణయ్య ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రం సందర్శించిన రామకృష్ణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో పెసలు మినుములు కొనుగోలకు ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వై. రామకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పెసలు ,మినుములు కనీస మద్దతు ధరకు పంట నమోదు చేసుకున్న రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తుందని తెలిపారు. మినుములు క్వింటా 7400 రూపాయిలు, పెసలకు 8682 రూ క్వింటాలుకు కనీస మద్దతు ధర ప్రభుత్వం కల్పిస్తుందని సూచించారు. ప్రస్తుతం పెసలుకు బయట తక్కువ రేటు ఉన్నదని రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసుకోదలచిన రైతులు వెంటనే రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించి వారి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.



ప్రభుత్వ నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పెసలు లేదా మినుముల ను ఉంచాలని, దాని కొరకు ఉపయోగపడే జల్లిడలు కొనుగోలు కేంద్రం వాళ్ళు ఏర్పాటు చేస్తారని తెలిపారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది ,జి డి ఎస్ ఎం కు ఏజెన్సీ వాళ్ళు చొరవ తీసుకొని రైతులకు విస్తృతంగా దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్, విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



## సమాజవాది పార్టీ ఆధ్వర్యంలో బాపట్లలో చలివేంద్రం ప్రారంభం

బాపట్ల, మేజర్‌న్యూస్: సమాజవాది పార్టీ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు శుభాకాంక్షలతో స్థానిక జిబిసి రోడ్ లోని సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయం దగ్గర (మేధ కాలేజ్ ప్రాంగణం) పాదచారులు ప్రయాణికులు మొదలైన వారికి చల్లని మంచి నీటిని ఉచితంగా సరఫరా చేసే చలి వేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ చలివేంద్రం ప్రారంభిస్తూ వేసవి కాలంలో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజవాది పార్టీ బాపట్ల ప్రజల మన్నన పొందటం చాలా హర్షనీయమని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేద శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజవాది పార్టీ వ్యవస్థాపకులు ఆధునిక భారతదేశంలో అభిమానులచే నేతాజీ అని పిలిపించు కొన బడడిన కీర్తిశేషులు ములాయం సింగ్ యాదవ్ సోషలిస్ట్ ఆశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నాయకత్వ అడుగుజాడలలో పయనిస్తూ సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు తదనంతరం చలివేంద్రం ప్రారంభ సందర్భంగా తొలిరోజు చల్లని మజ్జిగ సుమారుగా 500 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్, మద్ది బోయిన తాతయ్య, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, బోయిన సూరిబాబు, కాంఢ్రు శరత్ కుమార్, మొర్ల చిన వెంకటేశ్వరరావు, కొమ్మన బోయిన ఫణింద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులను మోసం చేసి పరారైన పచ్చాకు ముఠా మేస్త్రి, కూలీలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగన్నపాలెం గ్రామ కాపురస్తులు పొగాకు రైతులు కాకర్ల వెంకట సురేష్ బాబు, అడ్డాల హనుమయ్య అను వారికి పచ్చాకు కొట్లు 8 వరసలు కొట్టి డబ్బు తీసుకొని రాత్రికి రాత్రే రైతులు నిద్రించు సమయాన పాకలు ఖాళీ చేసి వెళ్లారు. అయితే పచ్చాకు పని మొదట్లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం బ్యారన్‌కి (11 ఎకరాలు) పూర్తి ఆకు అయిపోయేంత వరకు కొట్టే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. కానీ 21 రోజులు నాగాలు వేసినందున ఆకు చేలలో ఎండిపోయి నష్టపోతున్నందున, వారు ఆకు కొట్టకుండా ఎక్స్ట్రా డబ్బు డిమాండ్ చేసి పని ఆపివేశారు. ఈ మానసిక ఒత్తిడిలో తట్టుకోలేక మొదట ఒప్పందం కుదుర్చుకున్న రైతు అడ్డాల సుబ్బరావు జనవరి 2వతేది 2025 వారి మాటలు వలన, మద్యం సేవించి దుర్భాషలాడినందున ఒత్తిడితో చనిపో యాడు. అప్పటి నుండి ఆయన పొలం పని వారి అన్న అడ్డాల హనుమయ్య చూస్తున్నాడు. ఈ క్రమంలో వారు మధ్యలో ఆపివేసి వెళ్లిన పనిని వేరే కూలి ముఠా చేత పైన తెల్పిన ఇద్దరు రైతులు కూలి కొట్లు కొట్టించుకొంటుంటే పొలంలోకి వెళ్లి కూలీలను బెదిరించి, మీ వద్ద నుండి డబ్బు ఎలా వసూలు చేయాలో మాకు తెలుసు, మాకు లేబర్ చట్టం ఉన్నది, మాకు 4 రెట్లు డబ్బు వస్తుంది అని ముఠా మేస్త్రీలు గాలి పునర్ధన రావు తండ్రి ఆంజనేయులు, గాలి ప్రభుదాసు తండ్రి శింగయ్య, వీరితో పాటు దేవదానం వారి భార్య మరికొందరు మమ్ములను బెదిరించారు. ఈ విషయమై మేము మార్చి 19వ తేది మద్దిపాడు పోలీస్ స్టేషన్ నందు మా మధ్య జరిగిన విషయం గురించి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పైవిషయమం తయు మధ్య పెట్టి మాకు జరిగిన రూ.10లక్షలు ఆకు నష్టం మరుగున పరచి వారిని అనుకూలంగా, డిసిఎల్ వారి ఆఫీసులో ఎసిఎల్ఐ వారికి ఫిర్యాదు చేసి పేపర్ ప్రకటన చేసియున్నారు. పై విషయాలు గ్రామంలో రైతులను, బ్యారన్ డ్రైవర్లను ప్రజలను విచారించి తగు న్యాయం చేయాలని ప్రార్ధించారు.

## పగడాల ప్రవీణ్ కుమార్‌కు నివాళులర్పించిన దళిత బహుజన సంఘాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా దళిత బహుజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ దారుణ హత్యకు నిరసనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రవీణ్ పగడాలకు నివాళి అర్పించి నిరసన తెలియజేశారు. అంటరానితనం నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్



చార్వాక, బహుజన సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, పాస్టర్ల ఫెలోషిప్ సభ్యులు గుడిపాటి మోజెస్, బీఎస్పీ బాపట్ల నియోజకవర్గ కన్వీనర్ గుదేరాజారావు, సీనియర్ దళిత నాయకులు కొరగంటి శ్యాము, సీనియర్ ఫోటోగ్రాఫర్ దాసి నాగేశ్వరరావు, పాస్టర్ కాగిత రవికుమార్, సాల్వేషన్ ఆర్మీ మేజర్ సత్యానందం, పాస్టర్ ఇమ్మానుయేలు, దగ్గుమల్లి వారి పాలెం ఏబీఎం చర్చ్ పాస్టర్ చిన్నయ్య సూరి, సలగల సురేష్, సీనియర్ మైక్ సౌండ్ సర్వీసెస్ ఇశ్రాయేలు, బడుగు కిషోర్, సలగల బెసులయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్వారీయింగ్ అనుమతి కోసం ప్రజాభిప్రాయ సేకరణ






చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని రామతీర్థం ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు సర్వే నెంబర్ 55/3సిలో 14. 17 హెక్టార్లలో క్వారింగ్ అనుమతి కొరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి కే.లక్ష్మిప్రసన్న హాజరయ్యారు ఎన్విరా న్మెంట్ ఇంజనీర్ రాఘవరెడ్డి సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సదర్ సర్వే నెంబర్ నందు అనుమతి మంజూరు కొరకు ప్రజాభిప్రాయం సేకరించగా చీమకుర్తి, రాజుపాలెం లక్ష్మీపురం, మరియు బూదవాడ గ్రామాల చుట్టుపక్కల పరిధిలోని ప్రజలు పాల్గొని వారి అభిప్రాయాలు తెలియజేశారు. సదరు సమావేశంలో ఎటువంటి అభ్యంతరములు రాలేదు. రామతీర్థం పరిధిలో ఇఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని అదేవిధంగా క్వారీల్లో పనిచేసే కార్మికులు ప్రమాదానికి గురైనప్పుడు ఫస్ట్ ఎయిడ్ కొరకు అందుబాటులో ఉండే విధంగా ఒక అంబులెన్స్, ప్రభుత్వ డాక్టర్ ఎప్పుడు ఉండేలా చూడాలని, కాలుష్య నివారణ కొరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటాలని అదే విధంగా రోడ్డు మీద దుమ్ము లేవకుండా రోడ్డు పక్కన ఉన్న క్వారీల వాళ్లు వాటర్ ట్యాంక్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లించడం ద్వారా రోడ్డు మీద ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఇటువంటి క్వారీలు తమ ప్రాంతంలో విస్తరించడం వల్ల ఉపాధి కలుగుతుందని అందరూ వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న,, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాఘవరెడ్డి, చీమకుర్తి మండల తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, ఏపిఎండిసి డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ వారు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కాశీరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు మసీదు వద్ద రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ తర్లుపాడు మండల నాయకులు వెలుగు కాశీరావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ టిడిపి యువనాయకులు కందుల రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు భాషాపతి రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు వెలుగొండా రెడ్డి, యూత్ అధ్యక్షులు మేకల వెంకట్, టిడిపి సినియర్ నాయకులు ఈర్ల వెంకటయ్య, కాళంగి శ్రీనివాసులు, గౌతుకట్ల సుబ్బయ్య, వెన్నా రాజా రామ్ రెడ్డి, వెన్నా వెంకట రెడ్డి ఈర్ల పెద్ద కాశయ్య, ఉపాధ్యక్షులు షేక్ ఖైరు, షేక్ ఖాసీంవలిదొడ్డా సుబ్బారెడ్డి, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు కొండెబోయిన సునీల్, గంజారపల్లి మహేష్, శివకాసి, మోషే, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటాం

## మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ విషయాన్ని పాలకులు పున: పరిశీలన చేయాలని, లేదంటే ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య హెచ్చరించారు. గురువారం ప్రకాశం భవనం వద్ద చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడారు. దొడ్డి దారిలో చేస్తున్న ఈ వర్గీకరణకు పూర్తిగా వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. ప్రతి గ్రామం తిరిగి దళితులను ఐక్యం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తానని హెచ్చరించారు. మాదిగలకు మంత్రి పదవులు రెండు ఎక్కువగా తీసుకో అంతేకానీ దళితుల మధ్య గొడవలు పెట్టేటువంటి నీచ బుద్ధిని మానుకోవాలని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్న మాల ఉద్యోగులు మాల విద్యార్థులు మాలలందరూ ఐక్యమై ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లి వర్గీకరణ ఆపకపోతే రాబోయే తరాలు ఆపదలో పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాల మహానాడు కార్యకర్తలకు మాల నాయకులకు మాల ఉద్యోగులకు అందరికీ జై భీములు తెలియజేశారు.

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



### దక్షిణ అమెరికా ఖండం

- 12°28' ఉత్తరం నుండి 55°59' దక్షిణ అక్షాంశాలు మరియు 28°51' పశ్చిమం నుండి 91° పశ్చిమ రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నది.
- ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఖండం.
- మొత్తం దేశాల సంఖ్య 13
- ప్రపంచ భౌగోళిక విస్తీర్ణంలో 12% ఆక్రమించుకొని ఉంది.
- త్రిభుజాకృతిలోనూ, ఆకు ఆకారంలోనూ ఉన్న ఖండం.
- దీనినే పక్షి ఖండము అని కూడా పిలుస్తారు.
- దీనిని లాండ్ ఆఫ్ సూపర్ లేటివ్ అని, అతిగా ఉన్న ఖండము అని పిలుస్తారు.
- ప్రపంచంలో అత్యధిక ఎత్తులో ఉన్న రాజధాని నగరం 'లాపాజ్' బొలీవియా రాజధాని.
- భూ పరివేష్ఠిత దేశాలు – బొలీవియా (పెద్దది), పరాగ్వే
- పశ్చిమార్ధ గోళంలో అతిపెద్ద దేశం బ్రెజిల్
- దక్షిణార్ధగోళంలో అతి ఎక్కువ జనాభా గల నగరం మెక్సికన్ సిటి
- 3వ అతి ఎక్కువ జనాభా గల నగరం సావోపాలో (బ్రెజిల్)
- మధ్యధరా శీతోష్ణస్థితిప్రభలంగా గల ప్రాంతం శాంటియాగో (చిలీ)
- ప్రపంచంలో అత్యంత పొడి ప్రాంతం : అరికా (చిలీ) దీనినే ఘోస్ట్ టౌన్ అని పిలుస్తారు.
- ప్రపంచంలో పొడవైన పర్వతాలు – ఆండీస్ పర్వతాలు. ఇందులో ఎతైన శిఖరం అకాంగ్వా
- ప్రపంచంలో అత్యంతఎత్తులో ఉన్న జలపాతం ఏంజిల్స్(979 మీ.)
- ఈ జలపాతం కనైమా నేషనల్ పార్క్‌లో వెనిజులాలోని బోలివార్ రాష్ట్రంలోని గ్రాండ్ సబానా ప్రాంతంలో ఉన్నది.
- ప్రపంచంలో అత్యంత ఎతైన సరస్సు టిటికాకా. ఇది పెరూ, బొలీవియా యొక్క సరిహద్దులో ఆండీస్‌లో ఉన్నది.
- దక్షిణ అమెరికాలోని అతిపెద్ద సరస్సు మరకైబో సరస్సు.
- దక్షిణ అమెరికా ఖండ భూభాగంలో సూర్యుణ్ణి అనుసరించి వర్షపాతము. భిన్న శీతోష్ణస్థితులు అత్యధిక సంఖ్యలో వైవిధ్యభరితమైన పక్షిజాతులు నివసించడం.
- మౌంట్ ఓజస్ డీసలాడో అనేది దక్షిణ అమెరికాలో ఎతైన క్రియాశీలత అగ్ని పర్వతము. ఇది అర్జెంటీనాలో ఉంది.
- గాలిపాగస్ దీవులు – ఈక్వెడార్ పశ్చిమాన ఫసిఫిక్‌లో ఉన్నాయి.
- గుయాక్విల్ సింధుశాఖ – ఈక్వెడార్ పశ్చిమాన పసిఫిక్ ఉంది.



పాదం సుధాకర్ ఫ్యాకల్టీ

# మండల కో ఆప్షన్ సభ్యునిగా జాఫర్ సాదిక్ ఎన్నిక



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెంమండల కో ఆప్షన్ సభ్యునిగా సయ్యద్ జాఫర్ సాధిక్ ఎన్నికయ్యారు. ఆయనకు ఎన్నికల అధికారిగా బాధ్యతలు నిర్వహించిన మైన్స్ డిపార్ట్మెంట్ ఏడీఏ విష్ణువర్ధనరావు నియామక పత్రం అందజేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం యర్రగొండపాలెం మండల కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక జరిగింది. మొత్తం 18మంది ఎంపిటిసిలు ఉండగా అందరూ హాజరయ్యారు. వైసీపీ కో ఆప్షన్ సభ్యునిగా సయ్యద్ జాఫర్ సాధిక్, టిడిపి కో ఆప్షన్ సభ్యునిగా షేక్ ఖాసింలు బరిలో నిలిచారు. అయితే వైసీపీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ జాఫర్ సాధిక్‌కు పది మంది సభ్యులు మద్దతు తెలిపి చేతులెత్తడంతో అతన్ని విజేతగా ప్రకటించి నియామక పత్రం అందజేశారు. ఈ ఎన్నిక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా గిద్దలూరు సిఐ కె.సురేష్, యర్రగొండపాలెం, పెద్దదోర్నాల ఎస్సైలు పి.చౌడయ్య, మహేష్‌లు తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైస్ ఎంపిపి ఎం.ఆదిశేషు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# క్లాపేటలో నక్ష సర్వే



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని క్లా పేట సచివాలయం పరిధిలో జరుగుతున్న నక్ష సర్వే కార్యక్రమంను ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా కమీషనర్ మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు చెప్పట్టిన ఈ నక్ష సర్వేలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 10 యుఎల్‌బిలు మాత్రమే ఉన్నాయి అని, ఈ సర్వే ద్వారా అర్బన్ ప్రాపర్టీస్ అని డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేను 45 రోజులలో పూర్తిచేసేందుకు మన ఒంగోలు నగరంలో 42 టీమ్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సర్వే చేయడం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ ఉంటోంది అని అలానే సరిహద్దు గొడవలు లేకుండా ఉంటోంది అని తెలిపారు. నిర్దేశిత గడువు లోపల సర్వే పూర్తి చేసిన యుఎల్‌బిలకు కేంద్ర ప్రభుత్వం 3 విడతలుగా 30 కోట్లు రూపాయలు ఇన్సెంటివ్స్‌గా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పర్యవేక్షణలో గౌరవ ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కె.వెంకటేశ్వరరావుతో పాటు టీపీఓ బాబురావు, టీపీఎస్ శివ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి: ఎ.డి.ఎ




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు పంటలు సాగు చేసే ముందుగా భూసార పరీక్షలు చేయించుకుని భూమిలోని లోపాలను తెలుసుకొని పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ ఏడిఏ కె.బాలాజీ నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని పసుపుగల్లు రైతు సేవా కేంద్రం వద్ద భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ భూములలో సేంద్రియ కర్బనం శాతం తక్కువగా ఉందని, భూమిలో సేంద్రియ కర్బన శాతం పెంచుటకు రైతులు పచ్చిరెడ్డి ఎరువులు, పశువుల ఎరువులను అధికంగా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎండి. ఫరూక్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.